**ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే..**

ఇవాళ విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న రోడ్ షో అదిరిపోయిందని, బ్రహ్మాండంగా జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో మిగిలిపోయే రోజు అని అభివర్ణించారు. ప్రధాని చేతుల మీదుగా రూ.2,08,548 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఇవాళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాం అని వెల్లడించారు. ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిందని తెలిపారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**మన 'నమో' ప్రధాని అనే మాట...**

విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ సభలో ఏపీ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ ఆసక్తికర ప్రసంగం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని నమో పేరిట వేనోళ్ల కొనియాడారు. "సిటీ ఆఫ్ డెస్టినీకి వచ్చిన నరేంద్ర మోదీకి హృదయపూర్వకం స్వాగతం పలుకుతున్నాం. ప్రతి భారతీయుడి హృదయంలో నమో ఉన్నారు.

సూర్యాపేట | గురువారం | 09-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 329 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## మద్యం ధరలు పెంచితే భారం పడుతుంది

- బీర్ల ధరలను 33 శాతం పెంచాలని యూబీ కోరుతోంది
- పెంపుపై రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేశామని వెల్లడి
- నివేదిక వచ్చాక నిర్ణయం తీసుకుంటామన్న మంత్రి
- బీర్ల ధరలు రాష్ట్రంలోనే తక్కువగా ఉన్నాయి...
- అలాగే ఉండేలా చూస్తామన్న మంత్రి

హైదరాబాద్,జనవరి08,(నిజం చెపుతాం) బీర్ల ధరలను 33.1 శాతం పెంచాలని యునైటెడ్ బ్రూవరీస్ (యూబీ) కోరుతోందని, ధరలు అంతలా పెంచితే మద్యం కొనుగోలు చేసే వారిపై పెద్ద మొత్తంలో భారం పడుతుందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మద్యం ధరల పెంపుపై రిటైర్డ్ జడ్జితో కమిటీని ఏర్పాటు చేసి నివేదిక కోరినట్లు చెప్పారు. ఆ నివేదిక వచ్చాక ధరల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల వరకు అప్పులు చేసి వెళ్లిందని, వాటికి నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీని చెల్లిస్తున్నట్లు చెప్పారు. మరో రూ.40 వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇందులో ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించినవి రూ.2,500 కోట్లు ఉన్నాయన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వీటిలో రూ.1,139 కోట్ల బకాయిలు చెల్లించామన్నారు.

# ఏపీ ఇక అభివృద్ధిలో దూసుకుపోతుంది

**ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది...**

## ఏపీకి, చంద్రబాబుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుంది

- విశాఖలో కూటమి సభ
- ఏపీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని వెల్లడి
- విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం
- ఏపీపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది

\- ప్రధాని నరేంద్ర మోదీ



విశాఖ,జనవరి08,(నిజం చెపుతాం) విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఇక్కడి సింహాచల వరాహ నరసింహస్వామికి ప్రణామాలు ఆచరిస్తున్నానని తెలిపారు. ఏపీ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. తాను మూడోసారి ప్రధానిగా ఎన్నికవడంలో ఏపీ ప్రజలు చూపించి ప్రేమాభిమానాలు మరువలేనని అన్నారు. చంద్రబాబు ప్రసంగంలోని ప్రతి మాట వెనుక ఉన్న భావం అర్థమైందని... ఏపీకి సంబంధించి ప్రజలు, ముఖ్యమంత్రి ఏ విధంగా అయితే విశ్వాసం చూపిస్తున్నారో, ఆ విశ్వాసానికి ఎక్కడా భంగం కలగకుండా మీ లక్ష్యాలన్నింటినీ సాకారం చేసేందుకు కృషి చేస్తానని మోదీ స్పష్టం చేశారు. "ఇవాళ ఆంధ్ర ప్రజల స్వాగతం, ఆశీర్వాదాలు చూశాను. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తాను. ఏపీ అభివృద్ధితో దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. 2047 నాటికి ఏపీ 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి తోడ్పాటు అందిస్తాం. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్ర ప్రభుత్వం భుజం భుజం కలిపి నడుస్తుంది. అందుకే లక్షల కోట్ల విలువైన పథకాలతో ఏపీపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నేడు రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేర్చుతాయి. ఏపీ ప్రజల సృజనాత్మకత వల్ల రాష్ట్రం ఐటీ, టెక్నాలజీకి ఒక పెద్ద కేంద్రంగా మారింది. ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది. సరికొత్త టెక్నాలజీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రబిందువుగా మారాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ఏపీ సారథ్యం వహించాలి. ఏపీలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ కూడా అలాంటి అభివృద్ధి చెందే ప్రాజెక్టే. దేశంలో 2023లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రారంభించాం. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను మనదేశంలో ఉత్పత్తి చేయాలి అనేది మా లక్ష్యం. అందుకోసం ప్రారంభ దశలోనే రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్ లను తీసుకువస్తున్నాం. అందులో ఒకటి మన విశాఖ ప్రాంతంలో వస్తోంది. భవిష్యత్తులో విశాఖ నగరం ప్రపంచంలోనే అత్యధికంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే నగరంగా నిలుస్తుంది. ఈ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా అనేక ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థ కూడా అభివృద్ధి జరుగుతుంది.

➤ మిగతా 2వ పేజీలో..



## సీఎం రేవంత్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గోపీచంద్

\- క్రీడాకారులను ప్రోత్సహించే చర్యలు చేపట్టడం శుభపరిణామమన్న గోపీచంద్

హైదరాబాద్,జనవరి08,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జాతీయ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ కలిశారు. జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, ఇది హర్షణీయమన్నారు. క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేయడం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న పాలసీలు, తీసుకుంటున్న చర్యలు శుభపరిణామం అన్నారు. తెలంగాణలో క్రీడాకారులను అంతర్జాతీయస్థాయిలో నిలబెట్టేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు.

## ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన....

- వచ్చే మే 1లోగా కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని వెల్లడి
- మార్చి 31లోగా ఖాళీల వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్లు వెల్లడి
- ఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామన్న టీజీపీఎస్సీ




హైదరాబాద్,జనవరి08,(నిజం చెపుతాం) ఉద్యోగ నోటిఫికేషన్లపై టీజీపీఎస్సీ కీలక ప్రకటన చేసింది. వచ్చే మే 1వ తేదీ నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. ఇందుకోసం, మార్చి 31 లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపింది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది.కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి ఆరు నుంచి ఎనిమిది నెలల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం గ్రూప్స్ ఫలితాలు విడుదలయ్యేలా చూస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ నెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని వెల్లడించారు. ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు.

## మోదీ గారూ... మనిద్దరి స్కూల్ ఒకటే

- విశాఖ సభలో మోదీని కొనియాడిన చంద్రబాబు
- మోదీ ప్రపంచం మెచ్చిన నాయకుడు అని కితాబు
- ఇవాళ్టి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఒక రికార్డ్ అని వెల్లడి



విశాఖ,జనవరి08,(నిజం చెపుతాం) విశాఖ సభలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ ప్రపంచం మెచ్చిన నాయకుడు అని కొనియాడారు. అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలన మోదీ నినాదాలు అని వెల్లడించారు. ఒకేరోజున రూ.2,08,548 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఒక రికార్డ్ అని చంద్రబాబు పేర్కొన్నారు. తామిద్దరి ఆలోచనా తీరు ఒకటేనని వ్యాఖ్యానించారు."మోదీజీ...మీరు అభివృద్ధికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. మేము మిమ్మల్ని ఎప్పుడూ స్ఫూర్తిగా తీసుకుంటాం. అమరావతి రాజధానికి మీరే శంకుస్థాపన చేశారు. మీ ఆశీస్సులతోనే రాజధానిని పూర్తి చేసుకుంటాం. దాన్ని మీరే ప్రారంభిస్తారు. మీరు ఒకసారి అమరావతి రావాలని కోరుతున్నాం. నదుల అనుసంధానికి కూడా మీరు ప్రాధాన్యం ఇస్తారు. పోలవరం ప్రాజెక్టును మీ నాయకత్వంలో పూర్తి చేస్తాం. మీ ఆశీస్సులతో నదుల అనుసంధానం ప్రారంభిస్తున్నాం... మీ ఆశీస్సులతోనే పూర్తి చేస్తాం. అత్యంత వెనకబడిన ప్రాంతమైన రామాయపట్నంలో బీపీసీఎల్ ప్రాజెక్టు వచ్చింది. రాష్ట్ర ప్రజల మీకు ధన్యవాదాలు చెబుతున్నారు. గూగుల్ కూడా ఏఐలో పెట్టుబడులు పెట్టేందుకు విశాఖపట్నం వస్తోంది.

## కేటీఆర్ పై ఏసీబీకి మరో ఫిర్యాదు...




హైదరాబాద్,జనవరి08,(నిజం చెపుతాం) తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఏసీబీకి మరో ఫిర్యాదు అందింది. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) టెండర్లలో అవకతవకలు జరిగాయని, ఇందులో మాజీ మంత్రి కేటీఆర్ ప్రమేయం ఉందని బీసీ రాజకీయ జేఏసీ అధ్యక్షుడు యుగంధర్ ఆరోపించారు. ఈమేరకు ఏసీబీకి మాజీ మంత్రి కేటీఆర్ పై ఫిర్యాదు చేశారు. ఓఆర్ఆర్ టెండర్ ప్రక్రియపై విచారణ జరిపి కేటీఆర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, ఫార్ములా ఈ రేసు వ్యవహారంపై కేటీఆర్ పై ఇప్పటికే ఓ కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ ను ఏసీబీ గురువారం విచారించనుంది.

## కాంగ్రెస్ పాలనలో మహిళలు రూపాయి లబ్ధి పొందలేదు

## ఏడాది పాలనలో మహిళలపై నేరాలు పెరిగాయన్న సంజయ్

- ఏఐసీసీ ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వ్యక్తులతో నిండిపోయిందని విమర్శ
- కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదు...
- వ్యవస్థీకృత క్రూరత్వమని ఆగ్రహం



హైదరాబాద్,జనవరి08,(నిజం చెపుతాం) తెలంగాణ మహిళలు ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదని, పైగా సాధికారతకు బదులు వారిపై దాడులు చేశారని, ఇళ్లను పడగొట్టారని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏఐసీసీ ఫేక్ న్యూస్ ను వ్యాపింపజేసే వ్యక్తులతో నిండిపోయిందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదని... మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వమని మండిపడ్డారు. తెలంగాణలో ఏడాది వినాశకరమైన కాంగ్రెస్ పాలనలో అత్యాచార కేసులు 28.94 శాతం, మహిళల హత్యలు 13 శాతం, కిడ్నాప్‌లు 26 శాతం పెరిగాయని మండిపడ్డారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ భద్రత ఇస్తామని వాగ్దానం.

## కేటీఆర్ ఏసీబీ విచారణ...

## వీడియో, ఆడియో రికార్డింగ్ కు అనుమతించని హైకోర్టు

- ఏసీబీ విచారణకు లాయర్ ను తీసుకెళ్లేందుకు కేటీఆర్ కు హైకోర్టు అనుమతి
- ఏసీబీ కార్యాలయంలోని లైబ్రరీలో లాయర్ కూర్చోవాలని సూచన
- ఏమైనా అనుమానాలుంటే మళ్లీ పిటిషన్ వేయాలన్న హైకోర్టు

2



హైదరాబాద్,జనవరి08,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ-కార్ కేసుకు సంబంధించి ఏసీబీ విచారణకు తనతో పాటు లాయర్ ను తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలంగాణ హైకోర్టు అనుమతించింది. అయితే, కేటీఆర్ విచారణను వీడియో, ఆడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోరగా... దీనికి హైకోర్టు నిరాకరించింది. లాయర్ తో కలిసి రేపు ఏసీబీ విచారణకు వెళ్లాలని కేటీఆర్ కు సూచించింది.

## ఈ నెలాఖరు నుంచి ప్రజల్లోనే...

**వైసీపీ అధినేత జగన్**



- నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో జగన్ సమావేశం
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శలు
- చంద్రబాబు దుర్మార్గపు పాలనలో మనం ప్రజలకు అండగా ఉండాలని పిలుపు

2

## ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి..

- రాష్ట్ర ప్రభుత్వాలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం
- ఢిల్లీ ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న హామీలు




2

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై టీటీడీ సీరియస్

- తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు
- నిష్కాబేగం అనే ఉద్యోగి టీటీడీలో పని చేయలేదని స్పష్టీకరణ

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు భంగం కలిగేలా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై టీటీడీ సీరియస్ అయింది. టీటీడీపై అవాస్తవాలు ప్రచారాలు చేస్తున్నారని మండిపడింది. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ ప్రజా సంబంధాల అధికారిణిగా నిష్కా బేగం అనే మహిళ పని చేశారని, ఆమె ఇంటిపై ఈడీ దాడులు చేసిందంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని టీటీడీ స్పష్టం చేసింది.



# ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి..

### - జడ్జిల జీతాలు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

న్యాయమూర్తుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తూ ఉచిత పథకాలకు మాత్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ఉచితాలకు డబ్బులు ఉంటాయి కానీ జడ్జిల జీతాల చెల్లింపునకు మాత్రం ఉండవా?" అని నిలదీసింది. దేశంలోని న్యాయమూర్తులకు చాలీచాలని జీతాలు, పదవీ విరమణ అనంతరం అందుతున్న అరకొర ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ అఖిల భారత న్యాయమూర్తుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జడ్జిలు బీఆర్ గవాయ్, ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటీవలి జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ప్రకటించిన 'లడ్కీ బెహన్' పథకం, ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ ప్రకటించిన 'మహిళా సమ్మాన్ యోజన', కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆర్థిక హామీలను ఈ సందర్భంగా ధర్మాసనం ప్రస్తావించింది. "జడ్జిలకు జీతాలు చెల్లించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా ఆర్థిక పరిమితులను సూచిస్తుంటాయి. అయితే, ఎన్నికల సమయంలో మాత్రం 'లడ్కీ బెహన్' వంటి ఉచితాలు ప్రకటిస్తుంటారు. ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేందుకు రాజకీయ పార్టీలు మహిళలకు రూ.2,100 లేదా రూ.2,500 చెల్లిస్తామంటూ ఆర్థిక వాగ్దానాలు చేయడం మనం చూశాం" అని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

# ఏపీ ఇక అభివృద్ధిలో దూసుకుపోతుంది- ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి..

ఇక, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేసే అదృష్టం నాకు దక్కింది. ఏపీలో పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కనుంది. కృష్ణపట్నంలో క్రిస్ సిటీ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ ఉపాధి కలుగుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు పునాదిరాయి వేశాం. ఏపీ అభివృద్ధిలో ఈ రైల్వే జోన్ కూడా కీలకం కానుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకకరిస్తున్నాం. విశాఖ తీరం వందల ఏళ్లుగా ఎగుమతులు, దిగుమతుల్లో ప్రధాన పాత్ర పోషిస్తోంది. సాగర సంబంధింత అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చు. వికసిత్ ఆంధ్రకు కేంద్రం సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రధాని మోదీ విశాఖ సభ ద్వారా భరోసా ఇచ్చారు.

# కేటీఆర్ ఏసీబీ విచారణ...

మొదటిపేజీ తరువాయి..

ఆ తర్వాత ఏమైనా అనుమానాలు ఉంటే మళ్లీ హైకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. తనతో పాటు లాయర్ ను తీసుకెళ్లేందుకు అనుమతించాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, హైకోర్టు కొన్ని షరతులు విధించింది. విచారణ గదిలో కేటీఆర్, విచారణ అధికారులు మాత్రమే ఉంటారని... వారితో పాటు లాయర్ కూర్చోవడానికి కుదరదని హైకోర్టు స్పష్టం చేసింది. ఏసీబీ కార్యాలయంలోని లైబ్రరీ గదిలో లాయర్ కూర్చోవచ్చని తెలిపింది. లైబ్రరీలో కూర్చుంటే కేటీఆర్ విచారణ కనిపిస్తుందని హైకోర్టుకు అడిషనల్ అడ్వొకేట్ జనరల్ తెలిపారు. దీంతో, లైబ్రరీలో లాయర్ కూర్చోవాలని హైకోర్టు సూచించింది.

# ఈ నెలాఖరు నుంచి ప్రజల్లోనే... జగన్ కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

### - జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తానని వెల్లడి

వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలో నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని, చంద్రబాబు దుర్మార్గపు పరిపాలన వల్ల మనం ప్రజలకు తోడుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మన పాలనలో అన్నీ ఇంటివద్దనే డోర్ డెలివరీ చేశాం... కానీ ఇప్పుడు ప్రజలు టీడీపీ నాయకుల వద్దకు తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని జగన్ వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో మనమంతా ప్రజలకు అండగా నిలవాలని నేతలకు కర్తవ్యబోధ చేశారు. తాను కూడా ప్రజల్లోకి వస్తానని జగన్ వెల్లడించారు. జనవరి నెలాఖరు నుంచి లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తానని ప్రకటించారు. ప్రతి వారంలో 3 రోజులు ఒక పార్లమెంటు స్థానంలో మకాం వేస్తానని, ప్రతి రోజు రెండు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో సమావేశమవుతానని వెల్లడించారు. బూత్ స్థాయి నుంచి ప్రతి కమిటీ బలోపేతం కావాలని, సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇవాళ మనం కేవలం చంద్రబాబుతోనే యుద్ధం చేయడంలేదు, కుళ్లిపోయిన మీడియాతోనూ యుద్ధం చేస్తున్నాం అని వ్యాఖ్యానించారు. అందుకే పార్టీలో ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా ప్రాధాన్యత గుర్తించాలని జగన్ స్పష్టం చేశారు.

# దళిత కుటుంబంపై భూ వివాదం

### - 2018 వరకు ఉన్న రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ కు ఉబ్బపల్లి రాములమ్మ వినతి



మిర్యాలగూడ జనవరి 8 (నిజం చెబుతాం న్యూస్)మిర్యాలగూడ రూరల్ మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన ఉబ్బపల్లి రాములమ్మ సబ్ కలెక్టర్ మిర్యాలగూడ గారికి వినతి పత్రం అందించారు. సర్వేనంబర్లు 710, 711లలో సుమారు 16 ఎకరాలు 36 గుంటల వ్యవసాయ భూమి తమ పాలివాండ్లకు కలిగి ఉందని, అందులో కొంత భాగం అమ్మినా, సర్వేనంబరు 711/అ లోని 31 గుంటల భూమి అమ్మకం కాలేదని వివరించారు. 2018 వరకు పహానీలో తమ అత్త ఉబ్బపల్లి లచ్చమ్మ పేరున భూమి నమోదు ఉందని, 2023 వరకు భూమి తమ కబ్జాలోనే ఉన్నదని తెలిపారు. అయితే, 2023 ఆగస్టులో తమపై ముప్పా అంకయ్య-వెంగమ్మ గార్ల సంబంధీకులు దౌర్జన్యం చేసి పోలీసుల సహాయంతో భూమిని ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. ఈ దాడి సందర్భంగా రాజకీయ నాయకుల మద్దతుతో ప్రహారీ గోడ నిర్మించినట్లు రాములమ్మ ఆరోపించారు. భూమి పైన తిరిగి హక్కు కలిగి సాగు చేయవద్దని ప్రయత్నించగా, కొంతమంది దళితులపై కులపేరుతో దూషణలు చేశారని, తీవ్రంగా దాడి చేయాలని యత్నించారని వివరించారుఈ అంశంపై సర్వేనంబర్లు 710, 711లలో రికార్డులలో మార్పులు చేసి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు చేస్తూ, సమగ్ర సర్వే చేయించి అక్రమ దారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. రాజకీయ నాయకులు, పెద్దల ప్రమేయంతో జరిగిన ఈ వివాదంలో తమకు సహాయం చేయాలని ఉబ్బపల్లి రాములమ్మ కోరారు.

# ప్రజా అవసరాల పనులు సత్వరమే పూర్తి చేయాలి



ఆలేరు జనవరి 8 (నిజం చెపుతాం) ప్రజల అవసరాల పనులు సత్వరమే పూర్తి చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశి రెడ్డి అన్నారు. విద్యార్థుల కోసం స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల చెల్లింపు కోసం అప్పుల బాధ తో తల్లడిల్లుతున్నారు. విద్యార్థుల కోసం స్కాలర్షిప్ లకి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆలేరు రైల్వే గేటు పనులు కాలయాపన కాకుండా పనులు సత్వరమే అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏండ్లు గడిచిన పనులు చేయడం లో నిర్లక్ష్యం చేయడం కొనసాగుతూ ఉంటుంది. ఎలాంటి చర్యలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల తరువాత మళ్ళీ ప్రజల కోసం పనులు చేయడం నామ మాత్రంగా ఉందని చర్చలు జరుగుతున్నాయి. ఉచిత బస్సు ప్రయాణం చేసి ప్రజలకు బస్సులు ఆపడం లేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. టిక్కెట్ ధర తగ్గించి అందరికీ ఉపయోగ పడేలా ఉండేదని అభిప్రాయ పడుతున్నారు. పెన్షన్,రైతు బంధు,విద్యా వికాసం తదితర చేసే ప్రక్రియ జరగాలని అన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను మార్చాలి...

### -జాజుల లింగంగౌడ్



మిర్యాలగూడ జనవరి 8 (నిజం చెపుతాం న్యూస్)మార్చిలో జరగనున్న నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఏమ్మేల్సీ ఎన్నికల్లో ఇప్పటికే ప్రకటించిన పీఆర్టీయు అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి, యుటిఎఫ్ నుండి నర్సిరెడ్డి, టిపిఅర్టియు నుండి హర్షవర్ధన్ రెడ్డిల అభ్యర్థిత్వాలను మార్చాలనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధిపత్య వైఖరిసంఘాలు అగ్రవర్ణాల అభ్యర్థులనే నియమించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అసమానతలు లేని సమాజం కొరకు పనిచేయాల్సిన ఉపాధ్యాయ సంఘాలు ఒకే వర్గానికి జై కొట్టడం బాధాకరం అన్నారు. ఆయా సంఘాల్లో 80 శాతం బడుగు బలహీన వర్గాల కు చెందిన ఉపాధ్యాయులు ఉండగా ఎవరికి టికెట్ కేటాయించ కుండా తమ వారినే ప్రకటించు కోవడం సంఘాల నియంతృత్వనికి నిదర్శనం అన్నారు. తమ సంఘం సామాజిక దృక్పధం తో పని చేస్తాయని చెప్పుకునే సంఘాలు వరుసగా అగ్ర వర్ణాల కే అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయ లోకాన్ని మోసం చేయడమే అన్నారు. వారి ఆధిపత్య వైఖరి బట్ట బయలు అయిందన్నారు. బడుగు బలహీవర్గాలకు చెందిన ఉపాధ్యాయులు బయటికి వచ్చి బీసీ అభ్యర్థి నీ పోటీలో నిలిపి సంఘాలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ గొర్రెల పెంపకదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్ యాదవ్ బీసీ యువజన సంఘం నాయకులు ధోనేటి శేఖర్ రాంబాబు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆఫీస్ పై దాడిని ఖండించిన: పెంబల్ల జానయ్య



మునుగోడు జనవరి 08 (నిజం న్యూస్): బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేసిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ రోజు మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. దిష్టిబొమ్మ దానం చేసే క్రమంలో పోలీసులు ఆడుకోవడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మిగిలిన మంత్రులు. వెంటనే క్షమాపణ చెప్పాలిఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధు సూధర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, బిజెపి బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు,నియెజక వర్గ ప్రచార కార్యదర్శి బండారు యాదయ్య,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు మొగుదాల లింగ స్వామి,అక్కెనపల్లి సతీశ్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గాలయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్.కొత్త శంకర్, ఏర్పుల క్రాంతి కుమార్, దళితమోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, దళిత మోర్చా జిల్లా నాయకులు పందుల నర్సింహ, నీరుడు రాజారాం, సీనియర్ నాయకులు కంభంపాటి నర్సింహ, దాం విష్ణు, మండల కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంభంపాటి భూపాల్, బిజెవైయం మండల ప్రధాన కార్యదర్శి స్వామి, ఓ బిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి, నేలకంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# మిషన్ భగీరథ తాగు నీటి సరఫరాలో అంతరాయం

### - గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి
### - మిషన్ భగీరథ ఏఈ పి.లక్ష్మీనారాయణ



చౌటుప్పల్,జనవరి 8(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డు ప్రధాన రహదారి కూడలిలో జరుగుతున్న అభివృద్ధి పనులులో భాగంగా వర్కెట్ పల్లి,తాళ్లసింగారం, నేలపట్ల,చిన్నకొండూరు ఉపరితల(ఓ హెచ్.బి.ఆర్)లకు సరఫరా చేసే పైపులైన్ మరమత్తుల కారణంగా నీటి సరఫరాకు తేదీ 09,10,11 లలో అంతరాయం జరుగును. చౌటుప్పల్ మండలంలోని ఈ క్రింది 28 ఆవాసాలు ఆరేగూడెం,కాట్రేవు,పం తంగి, గుండ్లబావి,రెడ్డిబావి, తుంబావి,సైదాబాద్,అంకిరెడ్డిగూడెం, జిల్లెడుచెల్క, ఎస్.లింగోటం,జైకేసారం, అసోనిగూడెం,చౌటబావిగూడెం, పెద్దబావిగూడెం,నేలపట్ల, కుంట్లగూడెం,మందొల్లగూడెం,తూర్పుగూడెంసింగరాయచెరువు,చిన్నకొండూరురామసముద్రంబావి,పెద్దకొండ వారు నక్కలగూడెం,తంబల్లోనిబావి గుడ్డోనిబావి,వెంకటబావి, మసీదుగూడెంశేరీల గ్రామాలలో నీటి సరఫరాలో అంతరాయం జరుగుతుంది.కావున సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# బీజేపీ కార్యాలయం పై దాడి హేయమైన చర్య... కర్రె ప్రవీణ్

### -యాదగిరిగుట్టలో బీజేపీ శ్రేణుల నిరసన

యాదగిరిగుట్ట,జనవరి8 (నిజంచెపుతాం) బీజేపీ రాష్ట్ర కార్యాలయం,నాయకులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడంతో బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర బీజేపీ కార్యాలయం పై,పార్టీ నాయకులపై కాంగ్రెస్ గుండాలు రాళ్లు కోడిగుడ్లు కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకత్వం యూత్ కాంగ్రెస్ నాయకులకు ఇదే సంస్కారం నేర్పుతోందా దాడులు మీ సంస్కారం అయితే ప్రతి దాడి మేము ప్రారంభిస్తే రాష్ట్రంలో కాని దేశంలో కాని మీ పార్టీ ఆఫీసులో ఉండవు మీ నాయకులు ఉండరు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసులుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే మీ ఎమ్మెల్యేలు, ఎంపీలను,మంత్రులను గ్రామాల్లో తిరుగనివ్వమని, హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్



నెంబర్ రచ్చ శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కిషన్ నాయక్, మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శిలుచంద్రమౌళి,జిల్లా భానుచందర్,గజం



సంతోష్, మందోజు నరేష్,బోడబుచ్చిబాబు,సీనియర్ నాయకులు బెలిదే అశోక్,మిట్ట వీరేష్, కర్రె శ్యామ్, కాదురి ప్రమోదు,సురేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు జనవరి 8 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక వాగు లో చెక్ డ్యామ్ నిర్మాణం కోసం 3 కోట్ల 46 లక్షల 60 వేల రూపాయల నిధులతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం కొలనుపాక గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు పట్టణంలో 50 లక్షల రూపాయల నిధులతో మహిళా శక్తి భవనం తో పాటు ఇందిరమ్మ డెమో ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంఖుస్థాపన చేశారు. ఆ తర్వాత గుండ్ల గూడెం గ్రామంలో 5 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసారు. ఆలేరు మండలం శారజిపేట గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ 3 కోట్ల 46 లక్షల 60 వేల నిధులతో చెక్ డ్యామ్ నిర్మాణం చేయడం జరుగుతుందని,ఈ చెక్ డ్యామ్ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గంధమల్ల నుండి మరోసారి రైతులకోసం నీటి ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ నుంచి రైతులకు రైతు భరోసా



ఇవ్వనున్నట్లు తెలిపారు. అవసరమయ్యే లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఈ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందని



అన్నారు. గ్రామాల్లో మిగిలిపోయిన రోడ్లను భవనాలను నిర్మాణం చేసుకొని గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

# విశ్రాంత ఉపాధ్యాయిని కుటుంబాన్ని పరామర్శించిన.... నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



నల్లగొండ జిల్లా: తిరుమలగిరి( సాగర్) జనవరి 8(నిజం న్యూస్) కాన్స్టెన్సీ ఇంచార్జ్ నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం, గుర్రంపోడ్ గ్రామపంచాయతీ పరిధివద్దిరెడ్డిగూడెంలో గ్రామ వాస్తవ్యులు. గుర్రంపోడు మండల సీనియర్ పాత్రికేయులు (ఈనాడు) వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈరోజు వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళు లర్పించిన.నల్లగొండ జిల్లా శాసన మండలిసభ్యులు యం.సి కోటిరెడ్డి . ఎమ్మెల్సీ గారు మాట్లాడుతూ......ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పి, ఎన్నో కుటుంబాలకు వెలుగునిచ్చిన విశ్రాంత ఉపాధ్యాయుడు వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి మరణించటం బాధాకరమని అన్నారు. వీరి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఎమ్మెల్సీ తో పాటు.బి.ఆర్.యస్ పార్టీ నాయకులు కునూరి సైదిరెడ్డి, వేముల యాదయ్య,మేకల నాగిరెడ్డి,మాజీ సర్పంచ్ వద్దిరెడ్డి రవీందర్ రెడ్డి,కోటిరెడ్డి,బాలరాజు, రేపాక లక్ష్మయ్య మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ





వలిగొండ జనవరి 8 (నిజం చెపుతాం) మండల పరిధిలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సిబ్బంది హాజరు పట్టికను, ఫార్మసీ, ల్యాబ్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల ఆరోగ్య సేవలను సమీక్షించారు. హాస్పిటల్ కి వచ్చిన పేషంట్స్ తో సంభాషించారు. బీపీ, షుగర్ వ్యాధి గ్రస్తుల మందుల నిల్వలను పరీక్షించి అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్య సేవలను మెరుగు పరచడానికి అవసరమైన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రసిద్ధ్, డాక్టర్ ఉమామహేశ్వరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది రోగులు తదితరులు పాల్గొన్నారు.

# 10న యాదాద్రీశుడి ఉత్తర ద్వార దర్శనం



యాదగిరిగుట్ట,జనవరి8(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారు ఈనెల 10న ఉత్తర ద్వారా దర్శనమివ్వనున్నారు. ముక్కోటి ఏకాదశి( వైకుంఠ ఏకాదశి ) పర్వదిన సందర్భంగా శుక్రవారం ఉదయం5.15 గంటలకుస్వామివారు ఉత్తర ద్వారం ద్వారా గరుడ వాహనంపై వేంచేసి భక్తులకు దర్శనమిస్తారని,ఉత్తర ద్వార దర్శనం తిలకించేందుకు వచ్చే భక్తులకు దర్శన సదుపాయం కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో భాస్కరరావు తెలిపారు.(జనవరి 10 నుంచి 15 వరకు) స్వామివారి ఆలయంలో అధ్యయనోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో శ్రీ సుదర్శన నర్సింహ హెూమం,నిత్య/శాశ్వత కళ్యాణం,బ్రహ్మోత్సవాలు, జోడు సేవలు రద్దు చేశామని వెల్లడించారు.ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున లక్ష పుష్పార్చన, ఆర్జిత నిజాభిషేకం, సహస్ర నామార్చన రద్దు చేశామన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న 33/11 కెవి సబ్ స్టేషన్



రేవల్లి మండల రిపోర్టర్ 08 (నిజం చెబుతాం) రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో రేపు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టు విక్రమార్క చేతుల మీదుగా 33/11 కెవి సబ్ స్టేషన్ ప్రారంభం అవుతుంది. కాబట్టి విద్యుత్ శాఖ అధికారులు వనపర్తి ఎస్ఈ రాజ శేఖరం, డీఈ శ్రీనివాస్, ఇంచార్జ్ ఏడిఈ రవి శంకర్ రెడ్డి, రేవల్లి రేవల్లి మండల ఏఈ శ్రీశైలం , ఆర్టీజన్ సిబ్బంది సాయి ప్రసాద్ గౌడ్ పాల్గొని సబ్ స్టేషన్ పనులు పర్యవేక్షించారు

# ఈ నెల 9న ఉప ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటన

**- జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 08 (నిజం చెపుతాం)రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం9.30 గంటలకు రెవల్లి మండలం తల్పనూర్ గ్రామంలో 33/11 కే.వి సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తారు. అనంతరం గోపాలపేట మండలంలో ఎదుట్ల గ్రామంలో 33/11 కే.వి సబ్ స్టేషన్ ను ప్రారంభోత్సవం చేస్తారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం పక్కన ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో వనపర్తి మండలానికి చెందిన ఖాసింనగర్, చిమన్ గుంటపల్లి, మెట్టుపల్లి, నాగవరం గ్రామాలకు చెందిన( 4 ) 33/11 కే.వి., పెద్దమందడి మండలానికి చెందిన పామిరెడ్డి పల్లి గ్రామ 33/11 కే.వి., గోపాల్ పేట మండలం, చెన్నూరు గ్రామానికి సంబంధించిన 33/11 కే.వి., శ్రీరంగాపూర్ మండలం నాగరాల గ్రామానికి చెందిన 33/11 కే.వి మొత్తం 7 విద్యుత్ సబ్ స్టేషన్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. మధ్యాహ్నం కలక్టరేట్ లో అధికారుల సమావేశం ఉన్నందున ఇట్టి కార్యక్రమాలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకొని బుధవారం కలక్టర్ వనపర్తి విద్యుత్ శాఖ కార్యాలయం, గోపాల్పేట మండలం ఎదుట్లా సబ్ స్టేషన్ ను సందర్శించి ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, విద్యుత్ శాఖ డి.ఈ శ్రీనివాస్, తహశీల్దార్లు రమేష్ రెడ్డి, గోపాల్ పేట తహసిల్దార్ తిలక్ కుమార్ రెడ్డి, గోపాల్ పేట ఎస్.ఐ. ఇతర అధికారులు కలక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజలు ఎవరు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 08 (నిజం చెపుతాం)హత్య కేసులో నిందితునికి జీవిత కారాగార జైలు శిక్షతో పాటు 7,000/- రూ. జరిమానా విధింపుజిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు.ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు.హత్యానేరం ఋజువై నందున నేరస్తునికి జీవిత కారాగార జైలు శిక్షతో పాటు7,000/- రూ. జరిమానా విధించిన వనపర్తి జిల్లా గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం ఆర్, సునీత తేది:08-01-2025 నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.కేసు యొక్క వివరాలుఆత్మకూరు పోలీస్టేషన్ పరిధిలోని బాలకిష్టపూర్ తాండ కు చెందిన మూడవత్ మణెమ్మ ను భర్త గోపాల్ నాయక్ పెట్రోల్ పోసి తగులబెట్టి చంపినందున కొడుకు కృష్ణ ఫిర్యాదు పై తేది:05-11-2020 అప్పటి ఆత్మకూరు ఎస్సై, ముత్తయ్య %ఎతి.అశీ% 106/2020 యు/ఎస్ 302, 498 (ఎ) ఐపీసీ నందు కేసు నమోదు చేయగా తేదీ 20.122020 రోజు మృతురాలు మరణించగా అప్పటి సీఐ సీతయ్య గారు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. మృతురాలు ఇచ్చిన మరణ వాంగ్మూలంపై విచారణ జరిపి భార్యను వేధింపులకు గురిచేసి పెట్రోల్ పోసి చంపిన నిందితుడు మూడవత్ గోపాల్ పై అప్పటి సీఐ సీతయ్య గారు ఛార్జ్ షీట్ ఫైల్ చేయనైనది ప్రస్తుత సీఐ, శివకుమార్ గారు, ఎస్సై, నరేందర్ ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్, సత్యం, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు రాజేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. గోపాల్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున ఈ రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం ఆర్ సునీత తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను ఎస్పీ గారు అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్పీ గారు తెలిపారు. పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.

# రేవల్లి కాస్తూర్బా హాస్టల్ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి జన్మదిన వేడుకలు



రేవల్లి మండల రిపోర్టర్ 08 (నిజం చెబుతాం) రేవల్లి మండలంలో కస్తూర్బా గాంధీ హాస్టల్ లో వనపర్తి పుట్టినరోజు వేడుకలు రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా నోట్ బుక్స్ మరియు పెన్నులు అందించడం జరిగింది. మరియు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి 53 వ జన్మదిన సందర్భంగా విద్యార్థులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కస్తూర్బా గాంధీ హాస్టల్లో ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాదేపల్లి సురేష్ గౌడ్ ,మిద్దె రాములు , నాగ శేషి, సిరి మల్లేష్, శానాయిపల్లి లింగస్వామి, తప్ప రాజయ్య, శుభన్ పాషా, కూర చందు, ఎద్దుల కురుమయ్య, షఫీ హబీబ్, అజీమ్, బోర్ల సుబ్బయ్య, అంకురి రాముడు, అంకురి దేవయ్య, సాకలి శ్రీనివాసులు, సాకలి వెంకటస్వామి, కట్టేకల వెంకటస్వామి, బోర్ల మల్లయ్య, మ్యాదరామోని మల్లేష్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా మేఘా రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 08 (నిజం చెపుతాం)పుట్టిన రోజు సందర్భంగా వనపర్తి జిల్లా ఖిల్లాఘగాపురం మండల గట్టుకడిపల్లె శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సతి సమేతంగా సందర్శించి స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వేద పండితులు వేద ఆశీర్వాదాన్ని అందించారుఅనంతరం అందరికీ అన్న ప్రసాదాలను వడించి అందరితో కలిసి తీర్థ, ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. అలాగే గుడి ముందు కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం జరిగింది.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు





తంగళ్లపల్లి, జనవరి 8, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం లోని పలు గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులకు మండల కేంద్రంలోని బాబాజీ కాలనిలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎస్డిఎఫ్ నిధుల నుండి మంజూరైన హై మాస్ లైట్ లు వివేక నంద కాలని, రెడ్డి కాలనిలో ప్రారంభ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిధులు మంజూరుకు సహకరించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కి, నియోజకవర్గ ఇన్చార్జి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్, డైరెక్టర్ శైలజ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, మాజీ ఎంపీటీసీ లింగాల భూపతి, మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి, నాయకులు హారిక రెడ్డి, సుద్దాల కర్ణాకర్, మోర లక్ష్మీరాజం, రాపల్లి ఆనందం, పరశురాములు, ప్రశాంత్, మారయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...





తంగళ్లపల్లి, జనవరి 8, (నిజం చెపుతాం) నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో అండగా ఉంటుందని పేర్కొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాలగం ప్రవీణ్ (టోనీ)తంగళ్లపల్లి మండల కేంద్రంలోను, ఇందిరమ్మ కాలని గ్రామములోను పలువురి నాయకులు ఆధ్వర్యంలో, సి.ఎం సహాయ నిధి చెక్కులను లబ్ధారులకు అందజేసారు. ) అఖిల్ తంగళ్ళపల్లి 25000 వెల రూ"లు, 2) శిరీష 24000 రూ"లు, 3) బాలయ్య గౌడ్ తంగళ్ళపల్లి కి 40500 రూ"లు, ఇందిరమ్మ కాలని గ్రామానికి చెందిన అక్కేలా ఉమ శ్రీనివాస్ 32000 రూ, బి. నవనీత బాబు 16000 రూ. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యుడు, (జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు)ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ (టోనీ), రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్ (చోటు)కి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిధారులు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఎంసి వైస్ చెర్మెన్ నెరేళ్ల నర్సింగమ్ గౌడ్, డైరెక్టర్ పొన్నాల పర్శారములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు హారిక రెడ్డి, చెన్నామనేని ప్రశాంత్, గ్రామ కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్యామ్, మాజీ వార్డు సభ్యులు దుస మహేందర్, పడిగే రాములు, భాగ్యలక్ష్మి, శ్యామల, మద్దికుంట లక్ష్మీ, రాదవ్వ బూర రేనవ్వా, తదితరులు పాల్గొనన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్యాధికారిణి





ఇల్లంతకుంట జనవరి 8(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల ఇల్లంతకుంట మండల కేంద్రంలో.డి ఎం. డా" రజిత మేడం. పి హెచ్ సి ఇల్లంతకుంట ను ఆకస్మిక తనిఖీ సందర్భంగా ఓపి ల్యాబ్ ఫార్మసీ లను పరిశీలించి తగు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఏఎన్ఎం, లతో, ఎన్ సి డి, రిస్క్రీనింగ్, ఏ ఎన్ సి, రిజిస్ట్రేషన్ అన్ని ఆరోగ్య కార్యక్రమాల పై రివ్యూ తీసికోవడం జరిగింది. తదుపరి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది జిల్లా వైద్యాధికారి నీ సన్మానించడం జరిగింది.తర్వాత పెద్దలింగపూర్ లో నూతనంగా నిర్మించిన పి హెచ్ సి భవనాన్ని సందర్శించి,దాని ప్రారంభోత్సవానికి కలెక్టర్ ఎమ్మెల్యే కి అనుకూలమైన తేదీని ప్రకటిస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా"శరణ్య .డా" జీవన జ్యోతి, జిల్లా .డీడీఎం కార్తీక్,లింగం,శాంత, రమణ ప్రసాద్,పి ఎచ్ ఎన్ వెంకటరమణ ,తార భాయ్,హెల్త్ సూపర్వైజర్ జవహర్.ఏ ఎన్ ఎం లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం...

**- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి.**
**- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం.**
**డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వీడియో కాన్ఫరెన్స్.**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 8,( నిజం న్యూస్)స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజా భవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్నిర్వహించారు.మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలుఅందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులుతలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది. భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి కుశల్, పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టీజీ రెడ్ కో, పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్లు తదితరులు ఉన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డీఎఫ్ఓ బి.విశాల్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి దేసిరామ్ నాయక్, లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

---

## కమలాపూర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



**- అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్న ఎమ్మెల్యే**

భూపాలపల్లి, కమలాపూర్ ( నిజం చెపుతాం) జనవరి 8: భూపాలపల్లి నియోజకవర్గం భూపాలపల్లి గ్రామీణ మండలం కమలాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు బుధవారం నాడు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ నిధులు రూ.50 లక్షలతో గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో అర్హులైన వారికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేక, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. అనంతరం గ్రామస్తులు వారి వ్యవసాయ పొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్డు అభివృద్ధి చేయాలని అడగ్గా, రూ.20 లక్షలతో కమలాపూర్ నుండి పెద్దాపూర్ కు వెళ్ళే మట్టి రోడ్డును అభివృద్ధి చేయిస్తానని ఎమ్మెల్యే అన్నారు. వెంటనే ఆ పనులను ప్రారంభించాలని పీఆర్ ఏఈని ఎమ్మెల్యే ఆదేశించారు.

## బిజెపి విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

**- ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి.**
**- ఆదాన్ని, అంబానీ లాంటి వాళ్ళ వ్యాపారాలకు లక్షల కోట్ల రూపాయల లోన్లు మాఫీ, రాయితీల రూపంలో ప్రజాధనాన్ని దోచిపెడుతున్న బిజెపి.**
**- రాజ్యసభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానపరిచారు.**
**- రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన ఆరోగ్యారెంటీలను తప్పక అమలు చేయాలి.**
**- వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు వెంటనే చెల్లించాలి.**
**- రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని నాగయ్య డిమాండ్ చేశారు.**
**- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 8,( నిజం న్యూస్) కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, ప్రజల మధ్య చిచ్చుపెట్టి విభజించు పాలించు అనే పద్ధతిలో వెళుతోందని సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ .నాగయ్య ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మహబూబాబాద్ లో సీపీఎం జిల్లా కమిటీ సమావేశం ఆకుల రాజు అధ్యక్షతన జరిగింది. నాగయ్య మాట్లాడుతూ, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఐకమత్యంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అనేకరకాలుగా ప్రజలను విడగొట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆదాని, అంబానీ లాంటి వాళ్ళ వ్యాపారాలకు లక్షల కోట్ల రూపాయల లోన్ల మాఫీ, రాయితీల రూపంలో ప్రజాధనాన్నిదోచిపెడుతున్నదని, ప్రజా సంక్షేమం అభివృద్ధి పథకాలకు నిధులు లేవంటోందని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా ప్రశ్నిస్తే ప్రశ్నించేవారు దేశద్రోహులని కేసులు పెడుతోందని అన్నారు. దీన్ని సిపిఐ (ఎం) పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కులం పేరుతో, మతం పేరుతో ప్రజలను విడగొట్టి, ఈ రాజ్యాంగాన్ని రద్దుచేసి హిందుత్వ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని భావిస్తోందని విమర్శించారు. ఆ పరిస్థితుల్లోనే రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచారని తెలిపారు .అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి, రాజ్యాంగం ప్రకారంగా జరిగిన ఎన్నికలలో గెలిచి, రాజ్యాంగంపై ప్రమాణం చేసి మంత్రి పదవిని చేపట్టి రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అవుతుందన్నారు.ఇప్పుడు దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రయత్నం చేయడం రాష్ట్ర ప్రభుత్వాల ఉనికిని, ప్రత్యేక అధికారాలను పోగొట్టడానికి తప్ప నిజంగా దేశానికి ఉపయోగం లేదని, మరింత నష్టం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రత్యేక పథకాలు ఏర్పాటు చేసే వనరుల సమీకరణ అవకాశాలు, అధికారాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అధికారాలు కోల్పోతామని ఇది ప్రజలకే నష్టదాయకమని తెలిపారు. అందుకని ప్రజలు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. అదానీ సోలార్ విద్యుత్ కొనుగోలు విషయంలో దాదాపు 2500 కోట్ల రూపాయలు లంచాలు ఇచ్చారని అమెరికాలో కేసు బుక్కయ్యింది. లంచాలు ఇచ్చిన అదానీని అరెస్టు చేయాల్సింది పోయి బిజెపి ప్రభుత్వం ఆ కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నది. ఈమధ్య బిచ్చగాళ్లకు బిచ్చం వేసినా కేసు పెట్టాలని బిజెపి ఒక చట్టం చేశారు, కానీ 2500 కోట్లు లంచం ఇచ్చిన వాడిని మాత్రం ఆ కేసు నుంచి రక్షించాలని ప్రయత్నం చేయడం బిజెపికి, కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.పార్లమెంట్లో అదాని పై జరుగుతున్న చర్చను పక్కదారి పట్టించడానికి అంబేద్కర్ ను అవమానించి ప్రజల దృష్టిని మళ్లించారు. బిజెపికి , బిజెపి వెనకాల నున్న మనువాద పార్టీలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అనేకసార్లు అవమాన పరిచారు . దానికి కొనసాగింపుగానే నేడు అదానిపై చర్చను పార్లమెంట్లో జరగకుండా ఉండడానికి అంబేద్కర్నుఅవమానించారు. దీంతో దేశవ్యాప్తంగా ప్రజల నుంచి వ్యతిరేకత రాగానే నేనుఅంబేద్కర్నుఅవమానించలేదనిఅనడంవిడ్డూరమన్నారుపార్లమెంట్ సభ్యులపై దాడికి దిగారని మరో కొత్త డ్రామాను లేవనెత్తి మళ్లీ అసలైన ప్రజల సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం పార్లమెంట్ వ్యవస్థకే విఘాతం కలిగించడం అవుతుందని, ఇది నీచమైన రాజకీయమని విమర్శించారు. పార్లమెంట్లో ప్రజల సమస్యలపై చర్చించాల్సింది పోయి ఇలాంటి డ్రామాలకు తీరతీస్తున్న అమిత్ షా కేంద్రమంత్రికి అనర్హుడు అవుతాడు. అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను ఆయన లేవనెత్తుతున్న డ్రామాలను ప్రజలంతా ముక్త కంఠంతో ఖండించాలనిపిలుపునిచ్చారుఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను దక్కిన అమలు చేయాలని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు వెంటనే చెల్లించాలని పెన్షన్లు రేషన్ కార్డులు గ్యాస్ సబ్సిడీ కరెంట్ సబ్సిడీలను వెంటనే అందించాలని కోరారు రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని ఈ సందర్భంగా నాగయ్య డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో శెట్టి వెంకన్న, గుణగంటి రాజన్న, సూర్ణపు సోమయ్య, ఆల్వాల వీరయ్య, కందునూరి శ్రీనివాస్, కుంట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ...



భూపాలపల్లి,కమలాపూర్(నిజం చెపుతాం) జనవరి 8: భూపాలపల్లి మండలం, కమలాపూర్ గ్రామంలో ఇటీవల అప్పుల బాధతో బానోత్ దేవేందర్ చందన దంపతులిద్దరూ మృతి చెందారు. కాగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని చెప్పారు. వారి ఇద్దరు కుమారులు రిషి, జశ్వంత్ లకు భూపాలపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో అడ్మిషన్ కొరకు అధికారులతో మాట్లాడారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల చనిపోయిన మామిడి నర్సమ్మ కుటుంబ సభ్యులను కూడా ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, కార్యకర్తలు ఉన్నారు.

## తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా కృష్ణంరాజు



చెన్నారావుపేట రిపోర్టర్ డిసెంబర్ 8(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రెటరీ కృష్ణంరాజు తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.మంగళవారం వరంగల్ గ్రీన్ స్వేచ్ఛ ఫామ్ జాన్లో జరిగిన సమావేశంలో పంచాయతీరాజ్ కార్యదర్శుల నూతన కమిటీ ఎన్నికల్లో కృష్ణంరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా సీనియర్ కార్యదర్శి రామారావు, జనరల్ సెక్రెటరీ బూర్ల మధు, రమ్య, శారద, నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## అత్యవసర వాహనాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ బత్తిని మహేష్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జనవరి 8(నిజం న్యూస్ ) కొత్తగూడ మండలం లో ఉన్న అత్యవసర వాహనాలు ఐన 108,102,1962 వాహనాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ వాహనాల పని తీరు, రికార్డ్ మెయింటేనెన్స్, ఎక్సపైరిడ్ మందుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, పైలట్ లకు కే ఎం పి ల్ పెంచాలని సూచించారు. అలాగే కేసు తీసుకున్న వెంటనే క్షతగాత్రుల దగ్గరికి వెళ్లి వాళ్లకు భరోసా ఇవ్వాలని సూచించారు. 102 వాహనంలో బెనిఫిషర్స్ సంఖ్య పెంచాలని కెప్టెన్ లకు సూచించారు. అలాగే 1962 పశుసంచార వాహనం యొక్క పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పైలట్ లు వెంకటేశ్వర్లు, సందీప్,కెప్టెన్ లు ముస్సా మహ్మద్, ఈ ఎం టి లు దస్రు, రాంబాబు తది తరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు...

**- ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు**
**- ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్.**



ఏటూరునాగారం జనవరి08 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్. ఏటూర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ. ఆదేశాల మేరకు సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు రోడ్డు భద్రత నియమాల పై వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు.పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. బుదవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం సమీపంలో రోడ్డు భద్రతా పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఎస్ఐ తాజుద్దీన్ పాల్గొని మాట్లా డారు. పరిమితికి మించి జనాన్ని ఎక్కించి రవాణా చేసినట్లయితే చర్యలు తప్పవన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించి అధికారులకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరు ఎలిమెంట్ ధరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు.సైబర్ క్రైమ్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలిప్రజలు సైబర్ క్రైమ్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బుధవారం సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ వాట్సప్ గ్రూపులల్లో వచ్చేటువంటి లింకులను ఓపెన్ చేయకూడదన్నారు. ఎవరైనా ఫోన్లు చేసి తమ వ్యక్తిగత బ్యాంకు ఎటిఎం సంబంధిత వివరాలు అడిగితే సమాచారం తెలుపవద్దన్నారు. ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల మాదిరిగానే ఫోన్ చేసి డబ్బులు పంపించామని మోసాల కు పాల్పడే అవకాశం ఉంది అప్రమత్తంగా వ్యవహరించాలి. వాస్తవము అని ధ్రువీకరించుకున్న తర్వాతనే దూరంలో ఉన్న మీ కుటుంబ సభ్యులకు డబ్బులు పంపించుకోవాలి. సైబర్ నేరగాళ్ల ఊబిలో పడి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైండ్ ఎస్సైలు సాయి కృష్ణ. మధుకర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల పోషన చూడకుంటే స్థిరాస్తి కన్నవారికి అప్పగిస్తాం

**- సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తాం. ఆర్డీవో వెంకటేష్.**

ఏటూరునాగారం (ములుగు) జనవరి08 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: కన్న తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలు చూసుకొని పక్షంలో స్థిరాస్తి తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందని, జిల్లాలో సీనియర్ పౌరుల పోషణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని ములుగు ఆర్డిఓ, డివిజనల్ మేజిస్ట్రేట్ అధికారి వెంకటేష్ తెలిపారు. వారసత్వ ఆస్తిని అక్రమంగా పట్టా చేసుకుని వ్యవసాయం చేసుకుంటున్న వారిపై 1977 చట్టాన్ని అమలు చేసి కేసులను నమోదు చేస్తామని అన్నారు. గత నెల రెండో తేదీన ములుగు గ్రామానికి చెందిన ఇమ్మడి లక్ష్మి భర్త సమ్మయ్య కలసి తమకు గల వ్యవసాయ భూమిని తమ కుమారుడు ఇమ్మడి నాగరాజు, కోడలు ఇమ్మడి పద్మలు కలిసి ఏడు ఎకరాల 28 గుంటల భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని తమ పోషణను పట్టించుకోవడంతో పాటు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో తాము తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమం చట్టం 2007 సెక్షన్ 5 (1) క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని, ఇరుపక్షాల వారిని గత నెల 17న విచారణ జరపగా ఆస్తి తీసుకున్న విషయం తో పాటు తల్లిదండ్రుల పోషణ చూడటం లేదని విచారణలో తేలిందని అన్నారు. ఈ సందర్భంలో నాగరాజు అతని భార్య పద్మ కలిసి లక్ష్మీ కుటుంబానికి జీవన భృతి కోసం ప్రతి నెల 6000 రూపాయలు చెల్లిస్తామని లిఖితపూర్వకంగా అంగీకరించారని తెలిపారు. రానున్న రోజులలో ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోని పక్షంలో ఫిర్యాదు చేయాలని అన్నారు.

# ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి



**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం (ములుగు) జనవరి 08 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు %ట్ప్రజూం:̄7/స్త్రషెవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం...

**- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం.**
**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.**
**- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్.**






ఏటూరునాగారం(ములుగు) జనవరి08 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై బుధవారం ప్రజాభవన్ నుండి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీనాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, విద్యుత్ శాఖల సిఎండిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ రేడ్కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి. వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి పిఎం కుసుం పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 10 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. నిర్దేశించిన గడువులోగా 140 ఎకరాలను గుర్తించి నివేదికలు అందజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో దొంగతనాన్ని ఛేదించిన మానుకోట పోలీసులు

**- బంగారం, వెండి, నగదు 26 లక్షల 50 వేలు. స్వాధీనం**
**- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక.**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి. జనవరి 8, (నిజం న్యూస్)ఈనెల ఏడవ తేదీన ఏర నాగి సీతారాములు, సన్నాఫ్ వెంకటయ్య, అనే వ్యక్తి నరసింహుల పేట పోలీస్ స్టేషన్కు వచ్చి నా ఇంటిలో దొంగతనం జరిగినది అని ఫిర్యాదు చేశాడు. ధర్యాప్తును ప్రారంభించిన నర్సింహులపేట పోలీసులు, అనుమానాస్పద వ్యక్తులను విచారిస్తున్న సమయంలో కోటగిరి రవి,సన్ ఆఫ్, లక్ష్మీ నర్సు, 31 సంవత్సరములు, కులం, గౌడ, వృత్తి కూలీ, అతనిపై అనుమానం రాగా రవిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు.గత కొంతకాలంగా అప్పులు ఎక్కువ అయినందున, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో ఈనెల ఆరవ తేదీన మధ్యాహ్నం వ్యవసాయ పనులు చేసుకునే ఎరగని సీతారాములు ఇంటికి వచ్చాడు, ఉద్యోగరీత్యా చిన్న కుమారు డు, కోడలు కొలువకుపోగా మనవరాలు తొర్రూర్ లో చదువుకుంటుంది. ఇంటి వద్ద ఎవరు ఉండరని అనిపించిన రవి తన అప్పులు తీర్చుకోవడమే కాక జలసాలు కూడా చేయవచ్చునని మధ్యాహ్నం 1:30 ప్రాంతంలో సీతారాములు ఇంటికి వెళ్ళాడు. అక్కడ ఇంటి ముందర దర్వాజాకు తాళం వేయకుండా ఉండటం చూసి పక్కనే ఉన్న ఇనుపరాడు తో తలుపులు తెరిచి ఇంటిలోకి ప్రవేశించాడు. లోపల సీతారాం గదికి తాళం వేసి ఉండటం చూసి ఇనుపరాడుతూ తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారం, వెండి, నగదు దొంగిలించాడని పోలీసులు తెలిపారు. అక్కడి నుండి రవి తమ పొలం వద్దకు వెళ్లి తాను దొంగిలించిన సొమ్ముల మూటను ఒక రూమ్ లో దాచి పెట్టి ఇంటికి వెళ్ళాడు. పోలీసుల విచారణలో నేరం ఒప్పుకొని తాను దొంగిలించిన వాటిని పోలీసులకు చూపించగా వారు వాటిని స్వాధీనం చేసుకున్నారు. 24 గంటలలో ఈ దొంగతనాన్ని ఛేదించిన వారిలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ హత్తి రామ్, మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్, నరసింహుల పేట ఎస్ఐ, సిసిఎస్, ఎస్ ఐ, తహేర్ బాబా, సిబ్బంది పాల్గొన్నారు, వీరిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి .ఎస్. తెలిపారు.**



ఏటూరునాగారం(ములుగు) జనవరి 08 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బుదవారం కలెక్టరేట్ కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 01.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవం నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాటమని ఆయన స్పష్టం చేశారు.ఈ భద్రాతా వారోత్సవాలల్లోభాగంగా ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రదర్శనలు నిర్వహించడం సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణా పై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగస్వాములుగా మారాలని కలెక్టర్ సూచించారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి డి. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డి పి ఆర్ ఓ ఎం.డి. రఫిక్, ఎం వి ఐ వినోద్ రెడ్డి, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ ఉత్పత్తి పై రైతులకు అవగాహన నిర్వహించిన ఐటిడిఎ డిప్యూటీ డైరెక్టర్





ఏటూరునాగారం జనవరి08 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రాజెక్ట్ అధికారి ఐటీడీఏ, ఏటురునాగారం ఆదేశానుసారం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఏటూరునాగారం ఆధ్వర్యంలో పీఎం కుసుం పథకం పై రైతులకు అవగాహన కల్పించాలని బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరం నందు పేసా మొబిలైజర్ లకి సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 4 వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. దీనిలో భాగంగా ఈ యొక్క సమావేశంలో4 ఎకరాలు కలిగి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా లేదా రెవెన్యూ పట్టా కలిగి, సబ్ స్టేషన్ కి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న భూములను 25 సంవత్సరాలకు లీజుకు తీసుకొని లీజుకు తీసుకున్నటువంటి భూమి ఎకరానికి సంవత్సరమునకు గాను 12500 రూపాయలు చెల్లించటం జరుగును అని తెలియజేసినారు.ఆ యొక్క భూమిలో సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పటం జరుగుతుందని సూచించడం జరిగింది. ఈ విధంగా నెలకొల్పిన సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను స్వయం సహాయక సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది.ఈ పథకం కు ఆసక్తి కలిగిన ఆర్ ఓ ఎఫ్ ఆర్ లేదా రెవెన్యూ పట్టా కలిగినటువంటి రైతులు మరిన్ని వివరాల కోసం ఐటీడీఏ ఏటూరునాగారం కార్యాలయం నందు సంప్రదించగలరని తెలియజేసినారు.ఈ యొక్క కార్యక్రమంలో పోచం డిప్యూటీ డైరెక్టర్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ ఏటూరు నాగారం.రాజ్ కుమార్ ఏవో ఐటీడీఏ ఏటూరు నాగారం క్షేత్రయ్య, ఏటిడిఓ, భూపాలపల్లి జగదీశ్వర్ తహసీల్దార్ ఏటూరునాగారం సురేష్ బాబు ఎస్వో ఐటిడిఎ ఏటూరు నాగారం అనిల్ డిప్యూటీ తాసిల్దార్ కొమరం ప్రభాకర్ పైసా జిల్లా కోఆర్డినేటర్, అశోక్ ఏఈ విద్యుత్ శాఖ, మరియు ములుగు, మహబూబాబాద్ జిల్లాల పెస మొబిలైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంపివి వైరస్ పట్ల ప్రజలు... అప్రమత్తంగా ఉండాలి

**- తుంగతుర్తి ఏరియా దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ .నిర్మల్ కుమార్**

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 8 నిజం చెపుతాం హెచ్ ఎం పీ వి వైరస్ పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, మాస్కులు ధరించాలని తుంగతుర్తి దావాఖాన సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ అన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చలికాలంలో చైనాలో గతంలో కరోనా వైరస్ ఉద్భవించిన మాదిరిగానే నేడు నిమోనియా తరహాలో దగ్గు జలుబు తోపాటు జ్వరం వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించినట్లయితే వైరస్ నుండి విముక్తి కాగలుగుతామని, ఇమ్యూనిటీని పెంచే ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరు తీసుకోవాలని, కుటుంబంలో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు, శ్రద్ధ వహించాలని, ఆయన పేర్కొన్నారు. కుటుంబంలో లక్షణాలు కనిపించినట్లైతే దవాఖానకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

## మౌలిక వసతుల రూపకల్పనతోనే గ్రామాల అభివృద్ధి



**- రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగించాలి**
**- నియోజకవర్గంలో 1300 కోట్లతో అభివృద్ధి పనులు**
**- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 8 నిజం చెపుతాంరహదారులు మౌలిక వసతుల రూపకల్పనతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నియోజకవర్గంలో ఏడాదిలో సుమారు 1300 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కోడూరు గ్రామంలో అంగన్వాడి నూతన బిల్డింగు ఎస్సీ కమ్యూనిటీ హాల్ బీసీ కమ్యూనిటీ హాల్ పల్లె దవాఖాన అభివృద్ధి పనులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితిలో కోడూరు గ్రామం పేరు రావడం సంతోషకరమైన విషయం అని అన్నారు. నియోజకవర్గంలో ఏడాదిలో సుమారు 1300 కోట్లతో వివిధ రకాలైన అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఐకమత్యంతో పనిచేసి అత్యధిక స్థానాలు గెలుపొందుటకు కృషి చేయాలని కోరారు. ఫార్ములా కార్ రేస్ లో కోట్ల రూపాయలు అవినీతి జరిగినట్లు కేటీఆర్ జైలుకు వెళ్లడం తప్పదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సామ అభిషేక్ రెడ్డి పాపయ్య గౌడ్ ,రవీందర్ రెడ్డి, మహారాజ్ సుంకర జనార్ధన్ దాసరి శ్రీను వీరమల్లు కలకోట్ల మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## క్షేత్ర సందర్శనకు వెళ్లిన ఆయిల్ పామ్ రైతులు



తుంగతుర్తి, జనవరి 08, నిజం చెపుతాం ఆయిల్ పామ్ తోటల సాగులో మెలుకువలు తెలుసుకొనేందుకు తుంగతుర్తి డివిజన్ పరిధిలోని మండలాలకు కు చెందినపలువురు రైతులు బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పశ్చిమ గోదావరి జిల్లా లోని అంపా పురం గ్రామ క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఈ మేరకు జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తుంగతుర్తి డివిజన్ మండలాల్లో ఆయిల్ పామ్ తోటల సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శకు వెళ్లి ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖా ముకి చర్చించారు. ఈసందర్భంగా పంట సాగులో ఉండే కష్టా, నష్టాలు, పంట దిగుబడి, పంటను అమ్ముకునే విధానాన్ని నేరుగా అభ్యుదయ రైతులనుండి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అంపా పురంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరిని రైతులు సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారిని వీ ప్రమిత, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జే హరీష్, జూనియర్ మేనేజర్ శశి కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్,క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, భద్రాచలం, నాగరాజు, రమేష్ కరుణాకర్ ఏ ఈ ఓ లు సత్యం, సాయిరాజు, శ్రీనివాస్, మౌనిక తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించాలి- జింకల భాస్కర్



నేరేడుచర్ల జనవరి 8 ( నిజం చెపుతాం న్యూస్ ):నేరేడుచర్ల ప్రధాన కూడలి వద్ద ఉన్నటువంటి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం రోడ్డు వెడల్పులో భాగంగా తీసి పక్కన పెట్టడం జరిగింది. కానీ నెలలు గడుస్తున్నా ఆ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మాత్రం పక్కన పడవేసి ఉంచడం ఆయనను అని విధాలా అవమానించినట్లే...... రోడ్డు పక్కనే కంటిచూపు మేరలో ఉన్నా కనీసం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని మాతరం యూత్ అధ్యక్షుడు జింకల భాస్కర్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబంధిత అధికారులు వెంటనే అంబేద్కర్ విగ్రహానికి తగిన ఏర్పాట్లు చేసి పునః ప్రతిష్టించవలసిందిగా విజ్ఞప్తి చేశారు

# భక్త జన సందోహంగా శోభాయాత్ర...





**1.భక్తులను పరవశింపజేసిన శోభాయాత్ర.**
**2. రుక్మిణి సత్యభామ సమేతుడై ఏతెంచిన స్వామి.**
**3.గరుడ వాహనంపై ఊరేగిన పురుషోత్తముడు.**

హుజూర్ నగర్ జనవరి 8 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలో అతి పురాతనమై భక్తుల కొంగుబంగారమై విలసిల్లుతున్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం శోభాయాత్ర ఘనంగా జరిగింది. వందల సంవత్సరాల నుండి దేవాలయంలో ఉన్న తొమ్మిది (9) రకాల ఇత్తడి వాహనాలపై దేవతామూర్తులను, అమ్మవార్లను అందంగా అలంకరించి పురవీధులలో విద్యుత్ కాంతుల మధ్య 108 కాగడాలతో ఊరేగించారు. గత 24 రోజుల నుండి గోదాదేవి చేసిన ధనుర్మాస వ్రతానికి పులకించిన స్వామి తన పరివారంతో శోభాయాత్రగా విచ్చేసిన అద్భుత దృశ్యం నేడు ఆవిష్కృతమైంది. శోభాయాత్ర వాహన శ్రేణికి ముందుగా విశ్వక్సేనుడు పల్లకిలో బయలుదేరాడు. తదుపరి చిన్న పెద్ద గరుడ వాహనాలపై సీతారామచంద్రస్వామి, వేణుగోపాలస్వామి, కల్పవృక్ష వాహనంపై గోదాదేవి, హనుమ%శీ%త వాహనంపై శిఖర పెరుమాళ్ళు, అశ్వ వాహనపై నమాల్వార్లు, చిలుక వాహనంపై పెరియాల్వార్ల దేవతా మూర్తులను పట్టు వస్త్రాలు, పూలమాలల తో అలంకరించి ఊరేగించారు. చివరగా రోమా రోమాన రామ నామాన్ని నిలుపుకున్న హనుమంతుడు గజ వాహనంపై శోభాయాత్రకు బయలుదేరాడు. శోభాయాత్ర సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో,పూల, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ధనుర్మాసంలో నిర్వహించే ఇట్టి శోభాయాత్ర ప్రతి సంవత్సరం ఒక పండుగలా సాగుతోంది. వేలాదిగా భక్తులు, మహిళలు తెల్లవారుజాముననే దేవాలయానికి మంగళ హారతులతో పాల్గొనడం విశేషం. స్వామివారి పెద్ద గరుడు వాహనాన్ని మోసేందుకు భక్తులు పోటీపడ్డారు. గత రాత్రి నుండి పురవీధులను మున్సిపల్ సిబ్బంది చక్కగా నీళ్లతో శుభపరిచారు. మహిళలు పురవీధులన్నీ వివిధ రకాల రంగులతో రంగవల్లులతో స్వామివారికి స్వాగతం అలికారు. మహిళా భక్తుల కోలాటాలతో, గోవింద నామ స్మరణతో వీధులన్నీ మార్మోగాయి. పాత బస్టాండ్ వద్ద ఎదురుకోలు మహోత్సవం కన్నుల పండుగలా అర్చక స్వాములు వేద పారాయణ%శీ%తో నిర్వహించారు. భక్తులు దేవతా మూర్తులను కీర్తిస్తూ అంగరంగ వైభవంగా శోభాయాత్ర జరిగింది. ఇట్టి సందర్భంగా వేద పండితుల వేద పఠనం రమణీయంగా సాగింది. తిరుపావై, హారతి పాటలు ఎంతో వైభవంగా సాగాయి. పకీర నాదస్వర బృందం ఆలపించిన కీర్తనలు భక్తులను పారవశ్యంగా సాగాయి. అన్నమయ్య భజన మండలి పాటలు భక్తులను ఉర్రూతలూగించాయి. పట్టణ భక్తులు,పుర ప్రముఖులు బోయిలుగా స్వామివారి వాహనాలను తమ భుజాలపై మోసి ఊరేగించడం విశేషం. ఇట్టి కార్యక్రమాన్ని దేవాలయం ఈ.ఓ గుజ్జుల కొండారెడ్డి, మరియు దేవస్థానం అభివృద్ధి మండలి సభ్యులు గుండా రమేష్, నందయ్య, కోట సూర్యప్రకాష్ రావు, మహిళలు వంకాయల పద్మ, భారతమ్మ, పిచ్చమ్మ, వెన్న పద్మ పర్యవేక్షించారు. అర్చకులు స్థానాచార్యులు, పట్టణ ప్రముఖులు,విశేషంగా మహిళలు పాల్గొన్నారు

# నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలపైన అవగాహన

**- జిల్లా సైబర్ క్రైమ్ డిఎస్పీ ఎస్. శ్రీనివాస్**
**- సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**




నేరేడుచర్ల, జనవరి8 ( నిజం చెపుతాం న్యూస్) :నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ ల అవగాహన సదస్సురోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, లేదంటే వారి వలలో పడి మోసపోయే ప్రమాదం ఉందని జిల్లా సైబర్ క్రైమ్ డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ అన్నారు. బుధవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్, డ్రగ్స్ను నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మీ బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, వివరాలను ఇతరులకు తెలపవద్దని అన్నారు. ప్రతి రోజు ఫోన్లలో ఏదో ఒక రకంగా మోసం చేయడం కోసం సైబర్ నేరగాళ్లు ఏదో ఒకటి ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావద్దని, మెసేజ్ ల రూపంలో వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. పేస్ బుక్, ట్విట్టర్లు, ఇన్స్టాగ్రాంలలో మీ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోస్లను ఉంచకూడదన్నారు. ఏదైన సైబర్ మోసానికి గురి అవుతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఏవరైన వేదిపులకు గురి చేస్తే వెంటనే 100కి సమాచారం అందించాలని సూచించారు. సైబర్ క్రైమ్ దోపిడీ అయిన నగదును 39 లక్షల రూపాయలు ఫైబర్ క్రైమ్ మోసపోయిన బాధితులకు అందించడం జరిగింది కోదాడలో ఒక ఆర్థోపెటిక్ డాక్టర్ సైబర్ క్రైమ్ లో పడి కొంత నగదును పోగొట్టుకోవడం జరిగింది. ఆ నగదును రికవరీ చేసి సైబర్ క్రైమ్ ద్వారా అందించడం జరిగిందని తెలిపారు.యువత చెడు వ్యసనాల బారిన పడొద్దన్నారు. గంజాయి, మత్తుమందులకు సంబంధించిన మాచారం ఎవరికైనా తెలిస్తే పోలీస్లలకు సమాచారం అందించాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దన్నారు. కార్యక్యంలో హుజూర్ నగర్ సీ.ఐ. చరమందరాజు, నేరేడుచర్ల ఎస్సై .రవిందర్ నాయక్, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ వెంకటరమణ, అద్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో**
**- అందగట్ల అనంత ప్రకాష్ సమావేశంలో తెలిపారు.**




పాలకవీడు జనవరి 8 ( నిజం చెపుతాం న్యూస్):సిపిఎం పార్టీతెలంగాణ నాల్గవ రాష్ట్ర మహాసభలు ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయని సభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పిలుపునిచ్చారుతెలంగాణ ఏర్పడి దశాబ్ద కాలం గడిచిన ప్రజల సమస్యలు మాత్రం చేరడం లేదు కూలీలు అసంఘటిత రంగ కార్మికుల బతుకులు దీనంగా మారినాయని కౌలు రైతులను గుర్తించడానికి ప్రభుత్వం చర్యలు లేవని నిరంకుశంగా పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించి ఆరు గ్యారెంటీలు అనేక వాగ్దానాలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ గెలిపిస్తే ప్రభుత్వం మారింది తప్ప ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టిష్ నాయకులు గుర్రం ధన మూర్తి దొంగల వెంకటయ్య వడ్డే సైదయ్య ఆర్లపూడి వీరభద్రం పరంగి కృష్ణ మల్లారెడ్డి నన్నెపక రమేష్ మాతంగి ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు

## మహిళలను వేధించిన నిందితుడు అరెస్ట్




కోదాడ,జనవరి 08(నిజం చెపుతాం) కోదాడ డి.ఎస్పీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో డిఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 6 నెలల కిందట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ కోట సూర్య కళ కు ఫోన్ చేసి నేను ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్ నరేష్ రెడ్డి ని చెప్పి నీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి మాయమాటలతో ఆమెను లైంగిక వేధింపులకు గురి చేసిన నకిలీ అసిస్టెంట్ నిందితుడు బుధవారం నాడు బస్సులో విజయవాడ వెళ్తున్నాడు అని సమాచారం రాగా కోదాడ టౌన్ సిఐ.రాము ఆధ్వర్యంలో కోదాడ టౌన్ ఎస్సై రంజిత్ రెడ్డి సిబ్బందితో వెళ్లి పంది యాదిగిరి వయసు(24) అనే నిందితుని అదుపులోకి తీసుకొని విచారించగా తాను చేసిన నేరాలను అంగీకరించడంతో తన వద్ద నుండి(1) మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకుని నిందితుడిపై (7) క్రిమినల్ కేసులు నమోదు అయినాయి నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ టౌన్ సిఐ టి. రాము, కోదాడ టౌన్ ఎస్సై.రంజిత్ రెడ్డి మరియు ఐడి పార్టీ స్టాఫ్ అయిన బాల్తు శ్రీనివాస్, రామారావు, సతీష్ నాయుడు, యల్లారెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి...



**- జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు.**

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 8 నిజం చెపుతాంజిల్లాలో రానున్న సంస్థ గత ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందులకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. బుధవారం సాయంత్రం కొత్తగూడెం లో జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అత్యధిక సభ్యత నమోదు గుర్తించిన ఏఐసీసీ నాయకులు రెండవసారి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా గుర్తింపును పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎంపిక కావడం పట్ల ప్రత్యేకంగా జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దేవారం అనిత ప్రభాకర్ రెడ్డి, కోదాడ మహిళా ప్రధాన కార్యదర్శి ఉదయశ్రీ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ప్రవీణ్ రెడ్డి, సోమయ్య వెంకన్న రాజు మహేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్ల నుంచి బయలుదేరి వెళ్తున్న మలిదశ ఉద్యమకారుల పాధయాత్ర

**- మలిదశ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి.**



నేరేడుచర్ల, జనవరి 8 ( నిజం చెపుతాం న్యూస్):మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అనేక ఆటుపోట్లకు గురై నేడు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మలిదశ సంఘం చైర్మన్ రాపోలు నవీన్ కుమార్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయానాయుడు కోరారు. మలిదశ ఉద్యమ కారుల పాధ యాత్ర రెండవ రోజు బుదవారం నేరేడుచర్ల నుంచి ప్రారంభమైన సందర్భంగా వారు మాట్లాడారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో కూడిన ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని, వయస్సుతో సంబంధం లేకుండా రూ. 25వేల పించన్ అందించాలని, -అందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు ఇచ్చి రూ.10లక్షల వరకు వైద్య సహాయం అందించాలని కోరారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని పణిగిరి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2100 గృహాల్లో అర్హత కలిగిన ఉద్యమకారులకు 200 ఇండ్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఇంజమూరి రాజేష్, పెరుమాళ్ల సతీష్, తక్కెళ్ళ నాగార్జున, చిలకబాబు, కొమ్రరాజు వెంకట్, రణపంగ సైదులు, రణపంగ శ్రవణ్, ఎండి రఫీ, కొండ హరిబాబు, షేక్. మీర, జానీ, అంజయ్య, రామయ్య ఉన్నారు.

# రైతు ఉద్యమ నాయకులతో రాష్ట్రపతి మాట్లాడడాటానికి నిరాకరించడం అన్యాయం...

దమ్మపేట,జనవరి-08,(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోజనవరి 9న కొత్తగూడెంలో ఏ ఐ యు కె ఎస్ ఆధ్వర్యంలో జరుగు ధర్నాను జయప్రదం చెయ్యండి అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి రైతు సమస్యలు పరిష్కరించాలని ఎన్నో సంవత్సరాల నుండి దేశంలో రైతాంగం పోరాడుతున్నరు, పరిష్కరిస్తామని ప్రభుత్వాలు హామీలుస్తున్నవి కానీ మాట తప్పుతున్నాయి, సమస్యల పరిష్కారం కావడం లేదు ముఖ్యంగా రైతు పంటలకు కనీస మద్దతు ధరలు సమగ్ర ఖర్చుల ప్రాతిపాతికిన నిర్ణయించాలని, ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించాలని, రుణమాఫీ అమలు అందరికీ వర్తింపచేసి రద్దు చేయాలని, రైతు భరోసా ఎన్నికల హామీ ప్రకారం 15000 ఒకేసారి ఇవ్వాలని, పోడు భూముల సాగుదారులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము ఇట్టి సమస్యలపై జనవరి 9న దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా యునైటెడ్ కిస్ధాన్ సభ ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ఎదుట ధర్నాలో భాగంగా కొత్తగూడెంలో జరుగుతున్నదని రంగారెడ్డి అన్నారు ఈ ధర్నాలో జిల్లా రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం



చేయాలని విజ్ఞప్తి చేశారు అలాగే రైతు సమస్యల పరిష్కారం కోసం 45 రోజులుగా పంజాబ్ హర్యానా బోర్డర్లో సంబులు ఆమరణ దీక్ష చేస్తున్న జగత్ సింగ్ దలేవాల్ డిమాండ్ నెరవేర్చాలని తన ప్రాణాలు కాపాడాలని రైతు నాయకులతో చర్చించాలని డిమాండ్ చేస్తున్నాం అయితే ఇట్టి డిమాండ్లను ప్రభుత్వం రాష్ట్రపతి తో చర్చించటానికి నిరాకరించడం అన్యాయం దుర్మార్గమని నిరసిస్తున్నాం ఇప్పటికైనా రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ ముందుకు రావాలని డిమాండ్ చేస్తున్నాం, లేనియెడల దేశ వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్నం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము, నూపా భాస్కర్, టి యు సి ఐ జిల్లా నాయకులు గోనెల రమేష్, తోడం దుర్గమ్మ, చాప ముత్యాలరావు, కాకా రమేష్, వాడే గిరి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాపక్షం 2025 క్యాలెండర్ ఘనంగా మండల అధికారులతో ఆవిష్కరణ



కరకగూడెం 08 ( నిజం న్యూస్ ): ప్రజావక్షం క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజేందర్, ఏఈ సక్రు నాయక్, విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ రెడ్డి, కరకగూడెం ప్రజాపక్షం రిపోర్టర్ దుర్గం ప్రేమ్ కుమార్ తో కలిసి 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి తోపాటు ప్రజలను చైతన్య పరచడంలో పత్రికా గంగా నిది ప్రముఖ పాత్ర అని పాలక ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పత్రికలు పనిచేస్తున్నాయని దీనిలో ముఖ్యంగా ప్రజాపక్షం ముందు వరుసలో ఉందన్నారు. అనతి కాలంలోనే ప్రజాపక్షం ఎన్నో వాస్తవ కథనాలను రాస్తూ ప్రజలకు అత్యంత చేరువైందని వారు తెలిపారు. ఈ సందర్భంగా 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించడం ఎంత సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక రిపోర్టర్లు సురేష్, సురేందర్ బిక్షపతి వెంకట్ ప్రవీణ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను ఉల్లంఘిస్తున్న గుడ్ న్యూస్ స్కూల్ యాజమాన్యం?

## - ఫీజులు కట్టలేదని విద్యార్థులను పరీక్షకు అనుమతివ్వని ప్రిన్సిపాల్!
## - ఫీజుల వసూళ్ల కోసమే ప్రత్యేక పరీక్షల నిర్వహణ!

అశ్వారావుపేట, జనవరి-08 (నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోనిఫీజులు చెల్లించలేదని అశ్వారావుపేట గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను పరీక్షలకు అనుమతించకుండా మనోవేదనకు గురి చేస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పాఠశాలను నడపాల్సి ఉండగా, ఫీజులను కూడా నియంత్రించాల్సి ఉండగా, ఇవేమీ లెక్కలేవు అన్నట్లు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు భావించి, విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అత్యధిక ఫీజులు ముక్కుపిండి మరియు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అయితే పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల గురించి ఫీజుల గురించి తల్లిదండ్రులతో మాత్రమే చర్చించాలని, ఈ ప్రభావం ఎక్కడా కూడా విద్యార్థులపై పడకుండా ఉండాలని అనేకసార్లు ప్రభుత్వాలు జీవోలు ఆదేశాలు జారీ చేశాయి. అయినప్పటికీ అశ్వారావుపేట గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఇవేమీ పట్టనట్లుగా ఫీజుల విషయం వచ్చేసరికి ఆ ప్రభావం విద్యార్థులపై చూపిస్తూ, ఫీజులు కట్టడం లేదు కాబట్టి మీరు పరీక్షలు రాయనివ్వమంటూ విద్యార్థులను మనో వేదనకు గురిచేస్తున్నారు. ఈ విషయమై విద్యార్థులు తల్లిదండ్రులు కొంత గడువు కావాలని కోరినప్పటికీ ససేమిరా అంటూ విద్యార్థులను పరీక్షకు అనుమతించేది లేదని, విద్యార్థులను పరీక్షలు రాయనీకుండా వేధింపులకు గురి చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల దోపిడీని అరికట్టాల్సిన ప్రభుత్వాలు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం జారీ చేసిన సెలవులు కానీ, ప్రభుత్వం ప్రకటించిన పరీక్షలు పెట్టే విషయంలో కానీ పూర్తి విరుద్ధంగా నడుస్తున్నప్పటికీ, వారి ఇష్టం వచ్చినప్పుడు సెలవులు ఇచ్చుకోవడం, వారి ఇష్టం వచ్చినప్పుడు పరీక్షలు నిర్వహించడం, కనీసం స్థానిక మండల విద్యాశాఖకు కూడా తెలియపరచకుండా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నప్పటికీ ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న గుడ్ న్యూస్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఫీజుల వసూళ్ల కోసమే ప్రత్యేక పరీక్షల నిర్వహణ ఇదిలా ఉండగా ప్రభుత్వం ప్రకటించిన తేదీల్లో మాత్రమే ఎఫ్ ఏ పరీక్షలు కానీ, ఎస్ ఏ పరీక్షలు కానీ నిర్వహించాలని, విద్యా సంవత్సరం చివరలో ఏప్రిల్ నెలలో నిర్వహించాల్సిన ఎస్ ఏ పరీక్షలు ఈనెల ఆరవ తేదీ నుండి నిర్వహిస్తున్నారని, కేవలం స్కూల్ ఫీజులు వసూళ్ల కోసమే ఎప్పుడో జరగాల్సిన పరీక్షలను ఇప్పుడు నిర్వహిస్తున్నారని, అంతేకాకుండా ఫీజుల పేరుతో విద్యార్థులను పరీక్షలు రాయనియకుండా మానసిక వేదనకు గురి చేస్తున్నారని, దీనిపై విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక మండల విద్యాధికారికి, జిల్లా




విద్యాధికారికి, విద్యాశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న గుడ్ న్యూస్ స్కూల్ యాజమాన్యంపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# దృష్టి పెట్టి చదివితే.. సాధించలేనిది ఏమీ లేదు..



## - ఆర్టీసీ రిటైర్డ్ డిపో మేనేజర్... వెంకటేశ్వర బాబు...



చర్ల జనవరి 8 (నిజం న్యూస్ ) విద్యార్థులు దృష్టి పెట్టి చదివితే సాధించలేనిది ఏమీ లేదని రిటైర్డ్ ఆర్టీసీ డిపో మేనేజర్ జవ్వాది వెంకటేశ్వర బాబు అన్నారు గురుదేవ్ విద్యాలయం లో విద్యార్థుల భవిష్యత్తుపై మీకోసం మేమున్నాం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేదికలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడు తూ విద్యార్థులు ఒత్తిడికి గురై పరీక్షలలో వెనుకబడుతూండడం, వారి తల్లిదండ్రులు అవగాహన లేమితో - పిల్లల ప్రావీణ్యత గమనించకుండా వేరెవేరే కోర్సుల్లో చేర్చడం వంటి అనేక సమస్యలకు పరిష్కారం లభించే విధంగా సూచనలు చేశారు. ధైర్యంగా, నిబద్ధత - క్రమశిక్షణ లతో ఉంటే గొప్పగొప్ప లక్ష్యాలను చేదించగలరని, ఈ వయసు నుండే మెదడును మేథతో నింపుకునేలా చదువు కొనసాగాలని తెలిపారు. విద్యాలయం ప్రధానోపాధ్యాయులు గిరి ప్రసాద్ మేమున్నాం సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ లు ప్రారంభోపన్యాసం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాధికారి పరిటాల రమణ, సంఘ సేవకులు పరుచూరి మనోహర్ ప్రసాద్, దొడ్డి తాతారావు, గొట్టిపాటి శ్రీనివాసరావు, సొల్లంగి నాగేశ్వరరావు, కొమరవరపు రవి, పాత్రికేయులు - దొడ్డ ప్రభుదాస్, జవ్వాది మురళీకృష్ణ, తిరువాయిపాటి రాజేష్, గూబ సురేష్ తదితరులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సులు నిర్వహించాలి...

## - ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

పాలేరు జనవరి 8 నిజం చెప్పుతాం న్యూస్,,బుధవారం ఖమ్మం జిల్లా,పాలేరు నియోజకవర్గం,ఖమ్మం రూరల్ మండల కేంద్రం లో కళాశాలలు మరియు పాఠశాలల లో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరిన భూక్యా సురేష్ నాయక్.ట్రాఫిక్ నిబంధనలు మరియు నియమాలను విద్యార్థిని విద్యార్థులకు బోధించాలి అని కోరారు.భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ జీబ్రా క్రాసింగ్ వద్ద నే రోడ్డు దాటాలని,బస్సు ఆగినప్పుడు మాత్రమే ఎక్కడం దిగడం చేయాలని విద్యార్థులకు వివరించాలి అని ఉపాధ్యాయులను కోరుతున్నామని అన్నారు.తగిన వయస్సు లేకుండా,లైసెన్సు లేకుండా,చరవాని లో మాట్లాడుతూ,మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే జీవితాలు కోల్పోవాల్సి



వస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు బోధించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మేఘావాట్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు...



బోనకల్. జనవరి 8. నిజం చెపుతాం: మండల%శీ%లో రావినూతల రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 55లోని ప్రభుత్వ భూమి ఉన్నట్లు గుర్తించి 4.00 ఎకరాల విస్తీర్ణంలో సబ్ స్టేషన్‌కి అనుబంధంగా 1 మేఘావాట్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు స్థల పరిశీలించి అనువుగా ఉందని నిర్ధారించారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్, అన్నిశెట్టి పున్నం చందర్ . ఎంపీడీవో రురావత్ రమాదేవి. ఏపిఎం పద్మాలత, విద్యుత్ ఏఈ, ఆర్ ఐ లక్ష్మణ్, సర్వేయర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుబ్ల్ గాలిదుర్గారావు, బిజెపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు, మండల వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ.. అలుగుబల్లి నర్సిరెడ్డి.. పర్యటన..



చర్ల జనవరి 8 (నిజం న్యూస్ ) భద్రాద్రి డివిజన్లోని చర్ల దుమ్మగూడెం మండలాల్లో అలుగుబల్లి నర్సిరెడ్డి బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. దీనిలో భాగంగా వుంజుపల్లి ఆశ్రమ పాఠశాల. ప్రభుత్వ జూనియర్ కళాశాల. జడ్పీహెచ్ఎస్ తేగడ పాఠశాల. దుమ్మగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల. ప్రభుత్వ జూనియర్ కళాశాల రేగుపల్లి ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు ఉపాధ్యాయులు సమస్యలపై ఆయనకు వివరించారు ఆర్థిక శాఖ ఉపముఖ్యమంత్రి. బట్టి విక్రమార్క.జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్. ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు మాజీ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహారావు. మాజీ జిల్లా కార్యదర్శి ఏ వెంకటేశ్వర్లు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సంఘం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పాలేరు నియోజకవర్గం ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు




## - మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు
## - తల సేమియా వ్యాధిగ్రస్తులకు బ్లడ్ డొనేషన్ రక్తదానం చేస్తున్న బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు

పాలేరు జనవరి 8 నిజం చెపుతాం న్యూస్,,ఖమ్మం జిల్లా, తిరుమలాయ పాలెం మండలం, నెలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్, మాజీ ఎమ్మెల్యే కందాళ




ఉపేందర్ రెడ్డి పుట్టినరోజున బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు, పాల్గొన్నారు,ఈరోజు తల సేమియా వ్యాధిగ్రస్తులకు బ్లడ్ డొనేషన్ రక్తదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ గౌరవ తాత మధుసూదన్ సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య . తిరుమలాయ పాలెం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న .రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు . నేలకొండపల్లి మండల అధ్యక్షుడుఉన్నాం బ్రహ్మయ్య . కూసుమంచి మండల అధ్యక్షుడువేముల వీరయ్య,తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు. తిరుమలాయపాలెం కొప్పుల శ్రీనివాస్ .సుప్లేడు వశపొంగు వెంకన్న .అసనాబాద్ కాశీమల్ల మహేంద్ర అజ్మీర తండా రమేష్ మోహన్ ఇంకా తదితర గ్రామాల నుంచి పాల్గొని రక్తదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ పాలేరు నియోజకవర్గం స్థాయిలో సాయి గణేష్ నగర్ నందు విజయవంతం చేసినారు

# మాజీ మంత్రి కేటీఆర్ తప్పును ఒప్పుకొని వెంటనే ఏసీబీ కి లొంగిపోవాలి

## - కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఘునాథ్ యాదవ్.



శేరిలింగంపల్లి, జనవరీ 08 ( నిజం చెపుతాం ) : - ఫార్ములా ఈ కారు రేసు ఏసీబీ కేసు విచారణ దుమ్మా కొట్టి మీడియా ముందు అడ్డగోలుగా మాట్లాడుతున్న కేటీఆర్ ను వెంటనే అరెస్ట్ చేయాలి. దేశం వదిలి పారిపోక ముందే పాస్ పోర్ట్ సీజ్ చేయాలని కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఒక మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ 55 కోట్ల ప్రజాధనం ఎవడబ్బ సొమ్మని పరాయి దేశస్తులతో కలిసి దొంగలించావు. ఈ కొత్త సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ అవినీతి గా సంపాదించిన అక్రమ ఆస్తులు అన్ని ఒక్కొక్కటిగా బయటపెడతాం. కేటీఆర్ చేసిన తప్పుని ఒప్పుకొని, ప్రజలందరికీ క్షమాపణ చెప్పి తప్పకుండా జైలుకు వెళ్లాల్సిందే అని రఘునాథ్ యాదవ్ అన్నారు.

# మాడ్గులలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



మాడ్గుల జనవరి 08 (నిజం చెపుతాం):పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంటరీయన్ గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి పేరు నామకరణం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మాడ్గుల గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సీఎం చిత్రపటానికి రేవంత్ మిత్రమండలి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజల తరపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, మాజీ ఎంపిటిసి దేవయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మె శ్రీనివాస్ కురుమ, అరవింద్ గౌడ్, అచ్చయ్య గౌడ్, ఎస్ డి బాబా,హుస్సేన్,గోవింద్ రెడ్డి, లక్ష్మీనారాయణ ,గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో గౌతమ్ ఐఏఎస్ అధ్యక్షతన దిశ కమిటీ మీటింగ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 8 (నిజం చెబుతాం)మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ గౌతమ్ ఐఏఎస్ అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్ లో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ సహచర ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




# చెరువులను పాటించుకొని ఎమ్మెల్యే ఆర్కేపూడి గాంధీ....

## - మారబోయినా రవి యాదవ్...

శేరిలింగంపల్లి,జనవరీ 07 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి,నియోజకవర్గం పరిధిలోని మసీద్బండ బీఆర్ఎస్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ పిలుపు మెరుకు మంగళవారం గోపి చెరువు,మసీద్ బండ కుడికుంట చెరువు సందర్శించడం జరిగింది.రవి యాదవ్ మాట్లాడుతూ చెరువు లో ఉన్న పచ్చి,చెత్త తో చెరువు పక్కన ఉన్న ప్రజలు చాలా ఇబంది పడుతుందన్నారు.చెరువు లో ఉన్న కీటక పురుగులు,పాములు,కప్పలు, విషపూరితమైన కీటకాలు మరెన్నో ఎక్కడ లేని కొత్త రోగాలు, వ్యాధులు, వ్యాపిస్తున్నాయి. పొట్ట కూటి కోసం వచ్చిన ప్రజలు బతుకుతున్న కాలనీలో ఇటువంటి వ్యాధులు వ్యాపిస్తే వాళ్లు కష్టపడి సంపాదించిన సంపద మొత్తం ఆస్పత్రికే పెట్టవలసి వస్తుంది అన్నారు. ఈ చెరువులనీ పరిశుభ్రంగా ఉంచాలని అక్కడ ఉన్న ప్రజలు యువత వాకింగ్ కి నడిచేలా చెరువు పక్కన ఫుట్ పాత్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు . ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ ఈ చెరువుల బాగుపరిచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాలి. ఎప్పుడు ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ తన వెంట తిరిగే నాయకులకు డబల్ బెడ్ రూమ్ ఇప్పిద్దామా , వాళ్ళని సెటిల్ చేద్దామా , అనే ఉంటుంది కానీ ప్రజల మంచి చేద్దామని ఏ రోజు కూడా ఆలోచించని మన ఎమ్మెల్యే మనకి అవసరమా అంటున్న ప్రజలు బీ ఆర్ ఎస్ నాయకులు. యువతని చెడగొట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, యువత ఎక్కువగా మత్తు పదార్థాలుకు బానిస కావడానికి గల కారణాలు చెరువులను పట్టించుకోకపోవడం తో అక్కడ ఉన్న కాళీ స్థలలో గంజాయి, మందు తాగడం, చెడు పనులకు అడ్డాగా మారింది దీనికి కారణం ప్రభుత్వమే అన్ని మండిపడ్డారు. వద్దురా నాయన కాంగ్రెస్ పాలన అంటున్న ప్రజలు. ఏడాది దాటిన ఒక్కసారి కూడా ఎమ్మెల్యే







గాంధీ కాలనీ లోకి వచ్చింది లేదు ప్రజల సమస్యలు తెలుసుకుంది లేదు అంటున్న ప్రజలు. ఏదిఏమైనా ముందు ఈ చెరువుల సమస్య తీర్చాలి అని ఎమ్మెల్యే గాంధీని కోరుతున్నాము. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండేది మన బీ ఆర్ ఎస్ పార్టీ ఏ అని మారబోయిన రవి యాదవ్ మాటలో చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్. రాములు, శ్రీకాంత్ యాదవ్,సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్,గడ్డం శ్రీనివాస్,గంగాధర్ గౌడ్, సతీష్ గౌడ్,సాయి నందన ముదిరాజ్, మల్లేష్ పోతురాజు,నవీన్ గౌడ్,కిట్టు, నర్సింహా రెడ్డి,రాజు, చారీ,శివాజీ, మల్లేష్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, నాగరాజు, వెంకటేష్, స్వామి, మధు ముదిరాజ్, ప్రవీణ్ యాదవ్ , శివాజీ యాదవ్, సతీష్, శివ యాదవ్, రాకేష్ యాదవ్, చంటి యాదవ్,రాము గౌడ్, దివ్య తదితరులు పాల్గొన్నారు

# నిరాశ్రయులకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇల్లు పథకంపై కీలక సమావేశం




జూబ్లీహిల్స్ జనవరి 08 (నిజం చెపుతాం న్యూస్) ఇందిరమ్మ ఇల్లు పథకంపై చర్చించేందుకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే కు సంబందించిన ట్యాక్స్ ఇన్స్పెక్టర్స్ ఇతర సిబ్బంది తో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల పరిశీలన చేయడం జరిగింది డివిజన్ లోని అన్ని బస్తీ లలో సమగ్రంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది విశిష్ట సమావేశం జరిగింది సీఎన్ రెడ్డి కాంగ్రెస్ నేతలు హాజరైన ఈ సమావేశంలో సర్వే ప్రక్రియను క్రమబద్ధీకరించి విజయవంతంగా అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు ఇందిరమ్మ ఇల్లు పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలన సమర్థవంతంగా అమలు చేసేందుకు వ్యూహాలపై చర్చించడంపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు సమగ్ర సర్వే నిర్వహించాలని హాజరైన వారు ఉద్ఘాటించారు నిరుపేదలకు గృహ వసతి కల్పించాలనే పథకం లక్ష్యంతో సమావేశం యొక్క ఫలితం సంఘంపై సానుకూల ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తో పాటు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# గోపినగర్ ఉర్సు మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జనవరీ 08 ( నిజం చెపుతాం ) : - మత సామరస్యాలకు ప్రతీక ఉర్సు ఉత్సవమని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు. ముస్లిం సోదరులు ఆరాధ్య దైవంగా భావించే ప్రముఖ ప్రసిద్ధి గాంచిన “ఖ్వాజ గరీబ్ నావజ్” దర్గా ఉత్సవానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన గంధం, చాదర్ నెహ్రూనగర్ కమిటీ హాల్ వద్ద నుండి ఊరేగింపుగా భక్తి శ్రద్ధలతో మొదలై దర్గా వరకు చేరుకుని “ఖ్వాజ గరీబ్ నావాజ్” బాబా కు సమర్పించిన కార్పొరేటర్. అనంతరం దర్గాను దర్శించి చాదర్, పూల మాలలు కప్పి ముస్లిం పెద్దలచే ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం దర్గా నిర్వాహకులు కార్పొరేటర్ ని శాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..ఉర్సు ఉత్సవం మత సామరస్యాలకు ప్రతీక అని అందరు కలిసికట్టుగా ఉండి ప్రశాంతమైన వాతావరణంలో ఉర్సు ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సీనియర్ నాయకులు యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, రజాక్, దస్తగిర్, ఖాజా, రియాజ్, నవాజ్, జానీ, ఇజాజ్, ఈల్యాస్, నూర్, అబ్దుల్ గని, యూనుస్, ఇన్ఫాన్, ముసలయ్య, రవి, వెంకటేష్, సత్యనారాయణ, సైదులు, మహిళలు దివ్య, నిరూప స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి నిర్మూలన స్టేట్ లెవెల్ వర్క్ షాప్ మీటింగ్





షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 8 టిబీ అలర్ట్ ఇండియా వారు స్టేట్ లెవెల్ వర్క్ షాప్ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అయామ్ ఫర్ టీబీ ప్రాజెక్ట్ ప్రతినిధులతో స్టేట్ లెవెల్ వర్క్ షాప్ మీటింగ్ టీబీ గురించి ఈరోజు గోల్కొండ హోటల్లో వివిధ జిల్లాల పరిశ్రమలకు చెందిన ఉద్యోగులు ఇందులో పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగా షాద్నగర్ కొత్తూరు పారిశ్రామిక వాడనుండి వివిధ పరిశ్రమలలో పనిచేసే ఎంప్లాయిస్ ఈ కార్యక్రమంలో హాజరై టీబీ గురించి అవగాహనతో పాటు వారి పరిశ్రమలలో పనిచేసే వారికి కూడా అవగాహన కల్పిస్తామని చెప్పడం జరిగింది టిబి అలర్ట్ ఇండియా తరపున దాసరి రమేష్ టిబి పట్ల పూర్తి సమాచారం అందించారు ఈ స్టేట్ లెవెల్ వర్క్ షాప్ మీటింగ్ లో రంగారెడ్డి జిల్లా నుండి ఐ యాం ఫర్ టీబీ ప్రాజెక్ట్ ప్రతినిధులు దాసరి రమేష్ గారు పురుషోత్తం రాజు మరియు ఫీల్డ్ ఆఫీసర్ సింగిరెడ్డి వినోద్ ప్రేమ్ కుమార్ కృష్ణ శ్రీకాంత్ సత్య ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు.. సీఎం ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

## - ఉప్పల్ డివిజన్ లో పర్యటించిన జోనల్ కమిషనర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 8 (నిజం చెబుతాం)మహానగర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే నగరంలో అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. ప్రతి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని అభివృద్ధి చేస్తున్నట్టుగా తెలిపారు. అందులో భాగంగానే ఉప్పల్ నియోజకవర్గానికి రూ.35 కోట్ల నిధులును కేటాయించాలని మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ని కోరినట్టుగా గుర్తు చేశారు. వీటన్నింటి పర్యాసంగా బుధవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి సూర్యనగర్ కాలనీ ,లక్ష్మ రెడ్డి కాలనీ ,సాయి బాబా కాలనీ ,సాయి రామ్ కాలనీ , రామంతాపూర్ శ్రీ రమణపురం ,టీవీ కాలనీ విస్తృతంగా పర్యటించారు.కార్యక్రమంలో ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు ఈఈ హరిలాల్,ఏ ఈ మౌనిక, దుబ్బ నర్సింహా రెడ్డి,కందికంటి అశోక్ కుమార్ గౌడ్,సూర్యనగర్ కాలనీ అధ్యక్షులు జెట్ట సుధాకర్ బజారు పాండు,ప్రసాద్ బాకారం లక్ష్మణ్ ,దేవి రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ, రత్నం చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,శామీర్పేట్ రాకేష్ రెడ్డి ,తెల్కల



మోహన్ రెడ్డి డాక్టర్ లింగ రాజు, శ్రీనివాస్ సీతారామరాజు,ప్రొఫెసర్ శ్రీనివాస్ శేఖర్ సింగ్,ద్రావేశ్ ,రాంబాబు,లక్ష్మి నరసయ్య,పోచయ్య ,ప్రతాప్ రెడ్డి వెంకటేష్ గౌడ్ ,చారి ,కంచ మీద శీను సుబ్బ రెడ్డి ,టీవీ కాలనీ అధ్యక్షులు సత్తి రెడ్డి ,లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్ ,చర్చి కాలనీ అధ్యక్షులు పోలిశెట్టి సుధాకర్ శ్రీరమణ పురం అధ్యక్షులు రాములు బొక్క సురేష్ ,నాగేశ్వర్ రావు భవాని సాయిలు,రాఘవేందర్ సందీప్ భాస్కర్ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,సంతోష్ సి కే వాసుదేవన్ కనకచారీ ,వాసుదేవ్ రెడ్డి ,బ్రహ్మం ,కవిత ,పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల బకాయి బిల్లులను చెల్లించాలి



## - పిఆర్ టియు మాజీ అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్..

మాడ్గుల, జనవరి 08 (నిజం చెపుతాం) : ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని పిఆర్ టియు రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్ అన్నారు. మాడ్గుల,అవుర్పల్లి పాఠశాలలో పిఆర్ టీయు 2025 సంవత్సరం నూతన క్యాలండర్ విడుదల కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కన్నయ్య గారి గోవర్ధన్ యాదవ్, మండల విద్యధికారి సర్దార్ నాయక్ తో కలిసి బుధవారం ఆవిష్కరించారు.ప్రభుత్వం గత కొన్ని మాసాలుగా పెండింగ్ లో ఉన్న మెడికల్, సరేండర్ బిల్స్, జిపి ఎఫ్ బిల్స్,టిఎస్ జిఎల్ ఐ బిల్స్, పెండింగ్ లో ఉన్నందువలన ప్రభుత్వం దృష్టి సారించి బకాయి ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు సుధాకర్ యాదవ్,ప్రధాన కార్యదర్శి,గౌరవ అధ్యక్షులు లాలు నాయక్,రాష్ట్ర బాద్యులు రామలింగం,జానకి రామ్ నాయక్,ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర కుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల పంపిణీ




శేరిలింగంపల్లి, జనవరీ 08 ( నిజం చెపుతాం ) : - అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో పల్లె మురళీ, శ్రీకాంత్, అరుణ్, మరియు ఎం. ఎ. నగర్ కాలనీ నుండి రాంబాబు కడుకుంట్ల, నాగార్జున కుతాడి, నరేష్ కుమార్ యాదవ్ వారి సహకారంతో రెండు రోజులుగా చందానగర్ లోని పి.జె.ఆర్ స్టేడియంలో చేపట్టిన తాండ్ర కుమార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం జనవరి 06 2025 న అట్టహాసంగా ప్రారంభించి, మంగళవారం నాడు 07 జనవరి 2025 ఫైనల్ మ్యాచ్ తో ముగసింది. ఈ టోర్నమెంట్ లో 16 జట్లు పాల్గొనగా పవన్ 11 మరియు ఇలాపూర్ వారియర్స్ జట్లు ఫైనల్ కి చేరుకున్నాయి. ఫైనల్ లో పవన్ 11 జట్టు, ఐలాపూర్ వారియర్స్ జట్టుపై ఘనవిజయం సాధించింది. టోర్నమెంట్ విజేత లకి తాండ్ర రమేష్ చేతుల మీదుగా ట్రోఫీ మరియు 20,000/- నగదు బహుమతి , రన్నర్ టీమ్ కీ ట్రోఫీ మరియు 10,000/- నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.సి.పి.ఐ.యు నాయకులు తుడుం అనిల్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్ గౌడ్, బాలు మహేందర్, నవీన్ నేత, రాజిరెడ్డి, రాఘవేంద్ర, నరసింహ, నరేష్ కుమార్ యాదవ్, సత్యరాజ్ అతిథులుగా పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనవరి 10 వైకుంఠ ఏకాదశి

## - బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 8 (నిజం చెబుతాం)మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జనవరి 10 వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సందర్శించి రాబోయే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా ప్రభుదాసు మాట్లాడుతూ వచ్చేనెల జనవరి 10వ తేది వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహణ కార్యక్రమాలు ఏ విధంగా జరుపుకోవాలని భక్తులకు ఏ విధమైన అసౌకర్యం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయాలపై ఆలయ కమిటీ సభ్యులతో



కలిసి చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లెం బాలరాజ్, విక్రమ్, అశోక్ రెడ్డి, రాజశేఖర్, రామక్రిష్ణ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



మాడ్గుల జనవరి 08 (నిజం చెపుతాం): పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంటరీయన్ గ్రహీత సూదిని జైపాల్ రెడ్డి పేరు నామకరణం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మాడ్గుల గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సీఎం చిత్రపటానికి రేవంత్ మిత్రమండలి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజల తరఫున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, మాజీ ఎంపిటిసి దేవయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మె శ్రీనివాస్ కురుమ, అరవింద్ గౌడ్, అచ్చయ్య గౌడ్, ఎస్ డి బాబా,హుస్సేన్,గోవింద్ రెడ్డి, లక్ష్మీనారాయణ ,గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాళ్ళ సురేష్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 8 (నిజం చెబుతాం)బుధవారం తలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యాశాఖ మంత్రిగా ఎన్నికై మంత్రివర్గంలో చోటు దక్కాలని క్యాబినెట్ హోదా పొందాలని ఆశిస్తూ ప్రజా పాలనలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి సొంతం మండలానికి అధికనిధులు తీసుకొచ్చి మండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని కోరడం జరిగింది.

